నవతెలంగాణ
మహబూబ్‌నగర్
బుధవారం | మే 22, 2024 | www.navatelangana.com

ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి

- కాంగ్రెస్ గామ అధ్యక్షులు రమేష్



నవతెలంగాణ- రాజాపూర్

రాజాపూర్ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ జెండా వద్ద కాంగ్రెస్ గామ అధ్యక్షులు రమేష్ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ వర్ధంతిని మంగళ వారం ఘనంగా నివాళి అర్పించారు. ఈ కార్యక్రమ ంలో సీనియర్ నాయకులు గోవర్ధన్ రెడ్డి, రాజాపూర్ మండలం మైనార్టీ సెల్ అధ్యక్షులు నజీర్ బేగ్, రాజాపూర్ మండల ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు వెంకటేష్, మహేందర్ నాయక్, శ్రీశైలం వినోద్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణం



నవతెలంగాణ- మహమ్మదాబాద్

మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి జయంతి సందర్భంగా నరసిం హస్వామి ఆలయంలో మంగళ వారం లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణం ఘనంగా నిర్వహించారు. ఆలయ నిర్వాహకులు ఉదయం నుంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహమ్మదాబాద్ మండల కేంద్రానికి చెందిన దిడ్డికాడి గోపాల్ సునీత దంపతులు స్వామి వారి కళ్యాణం లో పాల్గొన్నారు.భక్తులకు అనంతరం దిడ్డికాడి గోపాల్ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ఎంపీపీ ఈశ్వరయ్య గౌడ్,పీఏసిఎస్సి మాజీ చైర్మన్ కమతం శ్రీనివాసరెడ్డి, మాజీ ఎంపీపీ శాంతి రంగ్య, మాజీ సర్పంచ్ రామ్ లాల్, బాలచందర్, అనంతయ్య గుప్తా, రాములు, ఆయా గ్రామాల భక్తులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

దేశం కోసం ప్రాణాలర్పించిన రాజీవ్ గాంధీ

- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



నవతెలంగాణ- మహబూబ్ నగర్

రాజీవ్ గాంధీ దేశం కోసం తన ప్రాణాలను అర్పించారని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం రాజీవ్ గాంధీ 33 వ వర్ధంతి సందర్భంగా సమహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ అతి పిన్న వయసులోనే దేశంలోనే అత్యున్నత పదవిని చేపట్టి ఎన్నో వినూత్నమైన కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు అని ఆయన చెప్పారు. అందులో భాగంగానే 25 సంవత్సరాలకు ఉన్న ఓటు హక్కు ను 18 సంవత్సరాలకే కల్పించి దేశ నిర్మాణంలో యువతను భాగస్వామ్యం చేశారని ఆయన తెలిపారు. ఐటి, కంప్యూటర్, టివి , సెల్ ఫోన్లు సామాన్యుడి చెంతకు చేరుటలో రాజీవ్ గాంధీ కృషి ఎంతో విలువైనది అని ఆయన వారి సేవలను కొనియాడారు. ముఖ్యంగా టెలికమ్యూనికేషన్స్ రంగాల్లో, రైల్వే, విమానయాన సంస్థల పురోగతి సాధించింది.ముందుచూపు తో దేశాన్ని ముందుకు నడిపిస్తున్న తరుణంలో విదేశీ శక్తులు, అంతర్జాతీయ కుట్రలో భాగంగా ఎల్టీటీఈ తీవ్రవాద దాడుల వల్ల దారుణహత్య కు గురికావడం జరిగిందని ఆయన అన్నారు. దేశంలో మళ్లీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రాజీవ్ గాంధీ స్ఫూర్తిని కొనసాగిస్తూ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు పెంచుతామని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలోటీపీసీసీ ప్రదాన కార్యదర్శి వినోద్ కుమార్, పీర్ మహ్మద్ సాధిక్, మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ షబ్బీర్ అహ్మద్, అబుబాకర్ , డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, ఫయీమ్, సత్తూరు చంద్రకుమార్ గౌడ్, సిజె బెనహర్, మారేపల్లి సురేందర్ రెడ్డి, బెక్కరి అనిత, మహ్మద్ ఫయాజ్, పెద్ద విజయ్ కుమార్, మల్లు నర్సింహ్మారెడ్డి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లక్ష్మణ్ యాదవ్, అజ్మత్ అలి, కౌన్సిలర్స్ సయ్యద్ మోసిన్, ఖాజా పాషా పాల్గొన్నారు.

ప్రతిభావంతులైన విద్యార్థులను ప్రోత్సహించాలి

- జిల్లా కలెక్టర్ జి.రవి నాయక్
- రెడ్ క్రాస్ విద్యా నిధి నుంచి మెడిసిన్ విద్యార్థులను చెక్కుల పంపిణీ



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

ప్రతిభావంతులైన విద్యార్థులను ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ జి.రవి నాయక్ అన్నారు. మంగళ వారం కలెక్టర్ బంగ్లా లో నిర్వహించిన కార్యక్రమంలో రెడ్ క్రాస్ విద్యా నిధి సహకారంతో గాంధీ , కాకతీయ ప్రభుత్వ వైద్య కళాశాలలో ఎంబీబీఎస్ తృతీయ చదువుతున్న సి. గోపిక, యం.హరిత లకు ఒక్కొక్కరికి ఒక లక్షా రూపాయల వంతున రెండు లక్షల రూపాయల చెక్కును జిల్లా కలెక్టర్ జి .రవి నాయక్ అందజేశారు. నీట్ - 2021 లో ఉత్తమ ర్యాంక్ ను సాధించి పేదరికం కారణంగా యం బి బి ఎస్ విద్యను అభ్య సించలేని పరిస్థితుల్లో రెడ్ క్రాస్ విద్యా నిధిని ఏర్పాటు చేసి దాని ద్వారా ప్రతి సంవత్సరం విద్యార్థులకు ఆర్థిక సాయం అందించడం అభినంద నీయమని కలెక్టర్ అన్నారు. రెడ్ క్రాస్ విద్యా నిధి సహకారంతో మెడిసిన్ ద్వితీయ సంవత్సరంలో 71శాతం మార్కులతో గోపిక, 65 శాతం మార్కులతో హరిత లు ఉత్తీర్ణత ను సాధించారు . ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఇరువురు విద్యార్థినుల ను ప్రత్యేకంగా సన్మానించి అభినందించారు. రెడ్ క్రాస్ చైర్మన్ లయన్ నటరాజ్ మాట్లాడుతూ రెడ్ క్రాస్ విద్యా నిధి నుంచి యంబీబీఎస్ చదువుతున్న నలుగురు విద్యార్థులకు ఆర్థిక సాయం అందిస్తున్నట్లు తెలిపారు. ప్రతిభ కలిగిన పేద విద్యార్థులను ప్రోత్సాహించేందుకు దాతలు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ వైస్ చైర్మన్ డాక్టర్ శామ్యూల్, కోశాధికారి ఎస్.జగపతి రావు, యంసి మెంబర్ , యూత్ రెడ్ సమన్వయ కర్త బాబుల్ రెడ్డి, జూనియర్ రెడ్ క్రాస్ సమన్వయ కర్త అశ్విని చంద్రశేఖర్, మేనేజర్ నర సింహా తదితరులు పాల్గొన్నారు.

పుట్టెడు కష్టాల్లో పునాస సాగు

- ప్రభుత్వ సహకారం కరువు
- రైతులకు చేరువ కాని పాలెం పరిశోధనలు
- సంకేతిక పరిజ్ఞానంపై ముందు చూపు కరువు
- చిరుదాన్యాలపై చైతన్యం చూపని అధికారులు
- పంట రుణ సహాయంపై ముందుకు రాని బ్యాంకు అధికారులు
- ఆందోళనలో రైతన్నలు



నవతెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

ఉమ్మడి జిల్లాలో వ్యవసాయం నూటికి 80 శాతం వర్షాధారం మీదనే ఆధార పడిసాగు అవుతోంది.గతంలో పునాస సాగు మొత్తం వర్షాధారం మీదనే ఆధారపడి సాగు సిద్ధమౌతున్నారు. వర్షాధార పంటల సాగు పట్ల అధికారులు ఏమాత్రం అవగాహన కల్పించడం లేదు. ముఖ్యంగా నాగర్‌కర్నూల్ జిల్లా సమీపంలో వ్యవసాయంలో నూతన ఒరవడులు సృష్టించేందుకు పాలెం దగ్గర పరిశోధనాలయం ఏర్పాటు చేసి నూతన వ్యవసా రంగాన్ని సృష్టిస్తున్నారు. అయినా పరిశోధనా ఫలితాలు మాత్రం ఈ ప్రాంత సాగుకు ఉపయోగ పడటం లేదనే విమర్శలున్నాయి. ముఖ్యంగా అధిక దిగుబడులు రావాలంటే ప్రధానంగా యంత్రీకరణ జరగాలి. యంత్రాల తో సాగు చేయాలంటే...ప్రభుత్వం సహకరించాలి. మరో వారం రోజుల్లో పునాస సాగు మొదలవుతోంది.ఇప్పటి వరకు సాగు ప్రణాళిక తయారు కాలేదు. ముఖ్యంగా ఉమ్మడి జిల్లాలో పంట రుణ సహాయం అందడం లేదు. విత్తనాలు, ఎరువులు, భూమి చదును చేయడానికి పెట్టుబడి కావాలి.అందుకు బ్యాంకులు పంట రుణ సహాయం చేయాల్సింది. పెరిగిన ధరలను దృష్టిలో పెట్టుకొని పంట సహాయం పెంచాల్సింది. ఆదిశగా ప్రభుత్వం అడుగులు వేయడం లేదు.

చిరుదాన్యాలపై అవగహన కరువు

ఆహార పంటలు, చిరుదాన్యాలపై రైతులకు అవగహన కల్పించడంలోవ్యవసాయఅధికారులు పూర్తిగా విఫల మౌతున్నారు. పత్తి, మిర్చి, మొక్క వేరుశగ, పప్పు దినుల వంటి వాణిజ్య పంటల మీద ఉన్న దృష్టి చిరుదాన్యాలైనా పెసర, మినుము, వరి, కందులు వంటి వాటి సాగులో అవగహన కల్పించడం లేదు. ముఖ్యంగా కూరగాయల సాగు విషయం లోనూ...అధికారులు శాస్త్రీయంగా సాగు చేసే పద్ధతిని రైతులకు చెప్పడం లేదు.దీంతో పక్కనే పాలెం పరిశోధనలు ఉన్నా. అవి రైతులకు ఏమాత్రం ఉపయోగడ పడటం లేదని రైతు సంఘం నాయకులు అంటున్నారు.

పుట్టెడు కష్టాలో పునాస సాగు కూనరిల్లుతోంది. సాంకేతిక పరిజ్ఞానం లేక యాంత్రిక విధానంపై ప్రభుత్వం చేయూత ఇవ్వకపోవడంతో ఆధునిక వ్యవసాయం ముందుకు సాగడం లేదు. ముఖ్యంగా వ్యాపార పంటలపై ఉన్న దృష్టి చిరుదాన్యాలపై లేకపోవడంతో ప్రతి ఏటాసాగు ఆహార పంటల సాగు పడిపోతుంది.పంట రుణంపై ఇంకా ఒక నిర్దిష్టమైన విధానం లేకపోవడంతో పెట్టుబడికోసం అప్పులు ఇవ్వడానికి బ్యాంకు అధికారులు ముందుకు రావడం లేదు.పాలెం పరిశోధనాలయం పక్కనే ఉన్నా...వాటి పరిశోధన ఫలితాలు మాత్రం సాగుకు ఉపయోగపడటం లేదన్న విమర్శలున్నాయి.పాలమూరు లాంటి కరువు జిల్లాకు ఆధునిక వ్యవసాయంపై దృష్టి సారించేలా చర్యలు తీసుకోవాలని రైతు సంఘాల నాయకులు కోరుతున్నారు.

పునస కష్టాలను తీర్చాలి

మరో వారం రోజుల్లో వర్షాలు పడితే ఖరీఫ్ మొదలవుతోంది. ముఖ్యంగా సాగులో తీసుకోవాల్సిన జాగ్రతలపై రైతులకు అవగహన కల్పించాలి. ముఖ్యంగా ఆహర వాణిజ్య పంటల యొక్క ప్రాధాన్యత తెలియచేయాలి. చిరుదాన్యాలు, కూరగాయల సాగుపై అవగహన కల్పించాలి. సకాలంలో పంట రుణాలు అందించడంతో పాటు రైతు బంధు వంటి ఆర్థిక సహకారం అందజేయాలి. లేనిచో రైతుల ఆగ్రహనికి గురికాక తప్పదు.

బాల్‌రెడ్డి, రైతు సంఘం జిల్లా కార్యదర్శి, వనపర్తి,

ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి

- వరి ధాన్యం కొనుగోళ్లపై సమీక్షించిన స్పెషల్ ఆఫీసర్ శృతి ఓజా
- ధాన్యం కొనుగోలు కేంద్రాలను అధికారులు సందర్శించాలి
- కొనుగోలు కేంద్రాలలో రైతులు ఇబ్బందులు పడకుండా చూడాలి



నవతెలంగాణ- మహబూబ్ నగర్ ప్రాంతీయ ప్రతినిధి

జిల్లాలో యాసంగి 2023-24 వరి ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయా లని ఇంటర్మీడియట్ విద్య కమిషనర్, స్పెషల్ ఆఫీసర్ శృతి ఓజా అధికారులను ఆదేశించారు. మంగళవారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయం లో జిల్లా కలెక్టర్ జి.రవి నాయక్ తో కలిసి రెవెన్యూ అదనపు కలెక్టర్, పౌరసరఫరాల శాఖ,వ్యవసాయ శాఖ,సహకార శాఖ,జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ,మార్కెటింగ్ శాఖ అధికారులతో వరి ధాన్యం కొనుగోళ్లపై స్పెషల్ ఆఫీసర్ శృతి ఓజా సమీక్ష నిర్వహించారు. జిల్లాలో వరి ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియపై వివరాలు అడిగి తెలుసుకు న్నారు. దీంతోపాటు ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో వసతులు, ఇంకా కొనుగోలు కేంద్రాల్లో ఎంత ధాన్యం ఉంది,ఇంకా ఎంత రావాల్సి ఉంది, ఎన్ని కేంద్రాల్లో కొనుగోళ్ళు పూర్త య్యాయి,మిల్లుల వద్ద ధాన్యం అన్ లోడ్ చేసుకునేందుకుఎంత సమయం తీసుకుంటున్నారు. 100శాతం ఎప్పటివరకు పూర్తి చేస్తారని, రైతులకు సకాలం లో డబ్బులు అందుతున్నాయా, ఇంకా ఏమై నా ఇబ్బందులు ఉన్నాయా అని సంబంధిత అధికారులతో ఆమె సమీక్షించారు. అనంతరం స్పెష ల్ ఆఫీసర్ శృతి ఓజా మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలను సంబంధిత శాఖల అధికారులు సందర్శించి క్షేత్ర స్థాయి లో ఏమైనా సమస్యలు ఉంటే పరిష్కరించాలని, రైతులు ఇబ్బంది లేకుండా అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు.ఎప్పటికప్పుడు ఆన్లైన్ చేస్తూ ధాన్యం అమ్మిన రైతులకు సత్వరమే డబ్బులు అందేలా చూడాలని అన్నారు.వర్షం కారణంగా ధాన్యం తడవకుండా కొనుగోలు కేంద్రాల్లో టార్పాలిన్ లు అందు బాటులో ఉంచాలన్నారు.ఈ నెలాఖరు లోగా కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు పూర్తి చేసి మిల్లులకు రవాణా చేయాలని ఆదేశించారుజిల్లా కలెక్టర్ జి.రవి నాయక్ మాట్లాడుతూ జిల్లాలో 191 కొనుగోలు కేంద్రాలు ప్రారంభించినట్లు,ఇంకా ధాన్యం రాకను మండలంలలో బట్టి ఐకెపి ద్వారా 12,పిఏ.సిఎస్.ద్వారా 11 వరి ధాన్యం కొను కేంద్రాల ద్వారా కొనుగోలు చేస్తున్నట్లు వివరించారు.జిల్లాలో 3534 రైతుల నుండి 19052 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి 33.45 కోట్ల చెల్లింపులు చేసినట్లు తెలిపారు తొలుత మిడ్జిల్ మండలం రాణి పేట,మున్న నూరు గ్రామం లలో ఏర్పాటు చేసిన పి.ఏ.సి.ఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రం లను సందర్శించి ధాన్యం కొనుగోళ్ల వివరాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు .రైతులతో మాట్లాడారు. ఈ సమావేశం లో రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు,డీఆర్‌డిఓ నర్సింహులు, పౌర సరఫరాల అధికారి శ్రీనివాస్,పౌరసరఫరాల సంస్థ మేనేజర్ ప్రవీణ్,డి. సి. ఓ పద్మ తదితరులు ఉన్నారు

పిడుగు పాటుకు ఎద్దు మృతి

నవతెలంగాణ-గట్టు

మంగళవారం సాయంత్రం కురిసిన భారీ వర్షాలు ఉరుములకు కాంచన కోలంట్ల తిమ్మన్న ఎద్దు మృతి చెందింది. మండలంలోని బోయిలగూడెం గ్రామానికి చెందిన కాంచన రంగస్వామి పొలం వద్ద పిడుగుపాటుకు గురై ఎద్దు మృతి చెందింది. మృతి చెందిన ఎద్దు విలువ దాదాపు రెండు లక్షల రూపాయలు ఉంటుందని బాధిత రైతు పేర్కొన్నారు.



తాటి ముంజలలో పోషకాలేన్నో..

ఎండాకాలపు ఉక్కపోతలు ఎంతలా ఇబ్బంది పెట్టినా. వేసవి వడగాలులు విలవిలలాడిపోయేలా చేసినా.సూర్యుడి ప్రతాపం మనల్ని మరెంత తాపానికి గురిచేసినా. వాటిని కాస్త మరిపించేవి- ఈ కాలంలోనే దొరికే ప్రత్యేకమైన పండ్లు. వాటిల్లో మామిడికాయలతో సమానంగా అందరికీ నచ్చేవి తాటి ముంజెలు. మంచు ముక్కల్లాంటి ముంజెల్లో తినడానికి ఏముంటుంది అని కొంతమంది అనుకుంటారు కానీ నిజానికి బోలెడన్ని పోషకాలున్నాయి.

నవ తెలంగాణ కందనూలు

కేవలం వేసవిలో మాత్రం దొరికే ముంజెల్ని మామూలు కాలాల్లోనూ తినాలనుకుంటే ఎలా... అందుకే మిగిలిన పండ్లలాగే ఎండు తాటిముంజెలూ దొరుకుతున్నాయి. శరీరానికి కావాల్సిన నీళ్లను అందించడం దగ్గర్నుంచి క్యాన్సర్ కారకాల్ని తరిమికొట్టే వరకూ ఎన్నో రకాలుగా ఉపయోగపడతాయి. ఇప్పటిదాకా అంతగా పట్టించుకోని ఆ విశేషాలేమిటో ఒక్కసారి విన్నారంటే- ఈ ఏడు ఎప్పటి కన్నా ఇంకాస్త ఎక్కువే లేలేత ముంజెల్ని జుర్రుకుని తినేస్తారేమో! నిజానికి జామ, మామిడి, అరటిలాంటి పండ్ల సంగతి వేరు, ముంజెల విషయం వేరు. ఎక్కువగా సహజసిద్ధంగా మాత్రమే పెరిగే తాటిచెట్ల నుంచి కొబ్బరికాయల్లాంటి తాటికాయల్ని దింపడం, వాటిని ఒక దగ్గరకు చేర్చడం, కాయల్ని కత్తితో కొట్టడం.. అబ్బో ఇదంతా కూడా పెద్ద ప్రయాసే. అంతేకాదు, తినడమూ అంత సులువేం కాదు... గుండ్రని తాటికాయకి పైన ఉన్న డిప్పను కోయగానే మూడు రంధ్రాలు కనిపిస్తాయి. వాటిల్లోనే పసుపు, నారింజ రంగు తొక్కలతో ముంజెలు ప్రత్యక్షమవుతాయి. అవి మరీ లేతవైతే వేళ్లతో జుర్రుకోవడమో కాస్త ముదురుగా ఉంటే తీసుకుని తినడమో చేస్తుంటారు. తతంగమంతా ఎలా ఉన్నా, చెట్టు మీద నుంచి నోట్లోకి చేరేవరకూ ఎంత శ్రమైనా... 'అబ్బ, జెల్లీ లాంటి ఆ ముంజె తినకుండానే వేసవి గడిచిపోతుందేమో' అంటూ వాటికోసం ఎదురుచూసేవాళ్లెందరో.



ఎన్ని పేర్లో...

శాస్త్రీయంగా 'బోరాసస్ ఫ్లాబెల్లిఫెర్ 'గా పిలిచే తాటిముంజెల్ని- తెల్లని రూపమూ చల్లని తీరునూ బట్టి ఆంగ్లంలో 'ఐస్ ఆపిల్' అనీ, కన్నడలో తాటి నుంగు, తమిళంలో నుంగు, బంగ్లాలో తాల్... ఇలా ఒక్కో చోట ఒక్కో పేరుతో పిలుస్తారు. పొడి, ఉష్ణమండల ప్రాంతాల్లో పెరిగే తాటిముంజెలు దక్షిణ ఆసియాకి చెందినవని చెబుతారు. ముఖ్యంగా భారత్, బంగ్లాదేశ్,శ్రీలంక దేశాల్లో అత్యధికంగా ఉంటాయి. ఏప్రిల్ నుంచి జూన్ వరకూ విరివిగా దొరికే ఈ ముంజెలు మన దేశంలో మిగతా ప్రాంతాల కన్నా తమిళనాడు, మహారాష్ట్ర, తెలుగురాష్ట్రాల్లో ఎక్కువగా కనిపిస్తాయి. ముంజెకున్న క్రేజ్ వల్ల పల్లెటూళ్లతోపాటూ పట్టణాల్లోనూ తాటికాయల్ని తీసుకొచ్చి గుట్టలుగా పోసి అమ్ముతుంటారు.

ఉత్పత్తులు...

కేవలం వేసవిలో మాత్రం దొరికే ముంజెల్ని మామూలు కాలాల్లోనూ తినాలనుకుంటే ఎలా... అందుకే మిగిలిన పండ్లలాగే ఎండు తాటిముంజెలూ దొరుకుతున్నాయి. ఎక్కడికైనా పంపేలా ప్రత్యేకమైన ప్యాకింగ్లో లభిస్తాయి. ముంజెలతో చేసిన జ్యూసు బాటిళ్లు వచ్చాయి. ఇంకా, ముంజెలకు అదనపు పదార్థాల్ని కలిపి కొత్త రుచిని సృష్టిస్తూ రకరకాల వంటకాలూ ట్రై చేస్తున్నారు. తెల్లగా తియ్యని నీళ్లతో నిండి ఉండే ముంజెలతో ఐస్ ఆపిల్ ఖీర్, ఐస్క్రీములూ, స్మూతీలూ, సలాడ్లూ, షర్బత్, బర్ఫీ, నుంగు పాయసం అంటూ తీయతీయని వంటల్నీ వండుతున్నారు. అంతేకాదు, జుట్టుకి, చర్మానికీ వాడే రకరకాల సౌందర్యోత్పత్తుల్లోనూ దీన్ని వాడుతున్నారు.



ఎన్ని ప్రయోజనాలు..

అధిక శాతం నీటితో ఉండే తాటిముంజెలు కూలింగ్ ఏజెంట్లా పనిచేసి శరీర ఉష్ణోగ్రతను తగ్గిస్తాయి. రోజంతా చురుగ్గా పనిచేయడానికి కావాల్సిన శక్తిని అందిస్తాయి. తక్కువ క్యాలరీలు, ఎక్కువ కాల్షియం, పీచు, ప్రొటీన్లు, ఐరన్, జింక్..., విటమిన్-సి, విటమిన్-ఎ, - విటమిన్-ఇ, విటమిన్-కె, విటమిన్ బీ7లతో ఉండే తాటిముంజెలు- ఎండాకాలానికి మంచి సూపర్ ఫుడ్ మరి. దీంట్లో ఉండే సోడియం, పొటాషియం ఖనిజాలు శరీరంలో ఎలక్ట్రోలైట్ల సమతుల్యతను కాపాడటంలో సాయపడతాయి. ఎండ వేడిమి కారణంగా మనం కోల్పోయిన పోషకాల్ని తిరిగి అందిస్తాయి. శరీరాన్ని డీహైడ్రేషన్ నుంచి రక్షిస్తాయి. తాటిముంజెలోని నీళ్లు పిల్లలకూ, వృద్ధులకూ ఎంతో మంచివి. ఎసిడిటీ, మలబద్ధకం, అల్సర్లలాంటి సమస్యల్ని నివారిస్తూనే జీర్ణక్రియను మెరుగుపరుస్తాయి. గర్భిణులు మిగతా ఆహారంతోపాటూ వీటినీ తీసుకున్నారంటే వాంతులూ వికారం నుంచి ఉపశమనం పొందొచ్చు. పాలిచ్చే తల్లులు తింటే సమృద్ధిగా పాలు పడతాయట. వేసవిలో దద్దుర్లు, స్కిన్ అలర్జీల్లాంటివి వస్తుంటాయి. ముంజెల్ని తిన్నా, గుజ్జును నేరుగా రాసుకున్నా చర్మం పొడిబారే సమస్య నుంచి కాపాడి నిగారింపుని అందిస్తాయి. ఇంకా జుట్టుకూ సహజసిద్ధమైన కండిషనర్లా పనిచేస్తూ కుదుళ్లను బలంగా చేస్తాయి. అధికశాతం పొటాషియంతో ఉండే ముంజెలు శరీరంలోని వ్యర్థాల్ని బయటికి పంపడానికీ, లివర్ను ఆరోగ్యంగా ఉంచడానికీ ఎంతో ఉపయోగపడతాయట. పొటాషియం వల్ల రక్తపోటు కూడా అదుపులో ఉంటుంది, ఇంకా గుండె, కిడ్నీలూ ఆరోగ్యంగా ఉంటాయి. బరువు తగ్గాలనుకునేవాళ్లకీ ముంజెలు మంచి ఆహారం. తక్కువ క్యాలరీలు, ఎక్కువ నీళ్లతో సన్నబడటంలో సాయపడతాయి. పైగా వీటిని తిన్న వెంటనే కడుపు నిండిన భావన కలిగి తక్కువ ఆహారం తీసుకుంటారు. ఆడవాళ్లు ఎక్కువగా ఎదుర్కొనే మూత్ర సంబంధిత వ్యాధుల బారి నుంచి ముంజెలు కాపాడతాయి. వీటిల్లోని యాంటీఇన్ఫ్లమేటరీ లక్షణాలు యూరిన్ ఇన్ఫెక్షన్లను దూరం చేస్తాయట. దీంట్లో ఉండే మెగ్నీషియం, ప్రొటీన్లు కండరాల్ని ఆరోగ్యంగా ఉంచుతూ తిమ్మిర్ల నుంచి ఉపశమనాన్ని ఇస్తాయి. లేత ముంజెల్ని పొట్టుతో సహా తినడం వల్ల శరీరానికి కావాల్సిన పీచు అందుతుందట. యాంటీ హైపర్గ్లైసెమిక్ ఏజెంట్లా పనిచేస్తూ డయాబెటిస్తో ఇబ్బంది పడేవాళ్లకు ముంజెలు ఎంతగానో ఉపయోగపడతాయి. వివిధ రకాల ట్యూమర్లూ, బ్రెస్ట్ క్యాన్సర్ కణాల్ని వృద్ధి చేసే కారకాల్ని నిర్మూలించే పోషకాలు తాటి ముంజెల్లో దండిగా ఉన్నాయి. శ్వాసకోశ ఇబ్బందులతో పాటు దగ్గు తగ్గించడంలోనూ ముంజెల పాత్ర ఎంతో ఉంది. పిల్లల్లో, పెద్దల్లో పోషకాహార లోపాన్ని తగ్గిస్తూ ఆరోగ్యానికి అవసరమయ్యే ఎన్నో రకాల పోషక గుణాలతో నిండిన ముంజెలు... నిజంగా అమృత ఫలాలే. ఈ ఎండల్లో గొంతు తడుపుకోవ డానికి ఎప్పటిలా కృత్రిమమైన కూల్డ్రింకులకు బదులు చల్లచల్లని ముంజెల్ని నోట్లో వేసుకున్నారంటే. అటు దాహమూ తీరుతుంది, ఇటు ఆరోగ్యమూ బాగుంటుంది.

IN THE COURT OF THE III ADDL DISTRICT JUDGE-CUM-FAMILY COURT AT MAHABUBNAGAR
G.W.O.P.NO.6 OF 2024
(In the matter of the Minor P.Naga Chaitanya,Age:15 years, r/o H.No.6-5-55/E/2,Hanmanpura locality,Mahabubnagar town and dist,under Guardianship Act)
BETWEEN :-
P.Naga Chaitanya,Represented by her natural mother Smt.P.Lavanaya
...Petitioner
AND
P.Uday Kumar Goud
To whow so ever it may concern and other
...Respondent

NOTICE

To,
1.P.Uday Kumat Goud s/o Late P.Masaiah Goud,Age:41 years
2.P.Bhanu Prakash,S/o Late P.Masaiah Goud,Age:38 years,
3.P.Kalavathi,w/o Late P.Masaiah goud,Age:50 years.
All are R/o Hamanpura Locality, Mahabubnagar.
4.To whom so ever it may concern

The above named petitioner filed Petition under sec:8(2) of the Guardian & Wards Act 1890 Read with sec:29(4) of the Guardian & Wards for seeking permission,to sale of the immoveable property of minor Petitioner P.Naga Chaitanya,Age:15 years,for the welfare and benefit of minor in respect of his share,against you and the same has been posted on 23-05-2024 for your appearance,if you failed appeara before the above courton 23-05-2024 at 10-30 A.M., the case will be decided on exparty.

(BY ORDER OF THE COURT)
V.VEERA BRAHMA CHARY
B.Sc.B.L.
ADVOCATE
MAHABUBNAGAR-509001

పెద్దమ్మ పండుగలో.. రావుల చంద్రశేఖర్‌రెడ్డి

నవతెలంగాణ - వనపర్తి రూరల్



వనపర్తి జిల్లా మదనపురం మండలం తిరుమలయ్య పల్లె గ్రామంలో మంగళవారం పెద్దమ్మ పండుగ సందర్భంగా వనపర్తి మా జీ పార్లమెంటు సభ్యులు రావుల చంద్ర శేఖర్‌రెడ్డి పాల్గొని అమ్మవారికి పూజలు చే శారు. గ్రామ ప్రజలను చల్లంగా చూడాలని పెద్దమ్మ తల్లిని వేడుకున్నట్లు పేర్కొన్నారు. అనంతరం మాజీ ఎంపీపీ శశిరేఖమ్మ టీకే కురుమన్న దంపతులను వారి ఇంటిదగ్గర ఘనంగా సన్మానించారు.

డీ. రాముకు ఘన నివాళి

నవతెలంగాణ - వనపర్తి రూరల్



సీపీఐ(ఎం)నాయకులు డీ. రాము నాలుగో వర్ధంతి సందర్భంగా సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో మంగళవారం ఆయన సమాధి వద్ద పట్టణ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీపీఐ (ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పుట్ట ఆంజనే యులు మాట్లాడుతూ యువకునిగా ఉన్నప్పటి నుంచి యువజన సంఘం డీవైఎఫ్ఐ నాయకులుగా పనిచేశారని, భవన నిర్మాణ కార్మిక సం ఘం పట్టణ నాయకులుగా, సీపీఐ(ఎం)పట్టణ నాయకులుగా అనేక సేవలందించారన్నారు. జీవించినంత కాలం సమాజ అభ్యున్నతికి పనిచేశారని, పనిచేసిన వారే చరిత్రలో మిగులుతారని అలాంటి నాయకులను సమాజం ఎల్లవేళలా గుర్తుంచుకుంటుందని అన్నారు . ఆయన వెంబడి సీపీఐ(ఎం) పట్టణ నాయకులు గంధం మదన్ , జి గట్టయ్య , జీ రాబట్టు , శ్రీ పుల్లయ్య , నారాయణ బాల పేరు , జి మన్యం తదితరులు పాల్గొన్నారు.



కూలీల డబ్బులు ఖాతాలో జమజేయాలి

- జిల్లా కార్యదర్శి ఎం ఆంజనేయులు

నవతెలంగాణ - వనపర్తి రూరల్

పోస్ట్ ఆఫీస్ ఖాతా ఉన్న కూలీలకు రెండు నెలల నుంచి డబ్బులు ఇవ్వని పోస్ట్ ఆఫీస్ సిబ్బందిపై తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం వనపర్తి జిల్లా కార్యదర్శి ఎం ఆంజనేయులు మండిపడ్డారు మంగళవారం నాడు వనపర్తి మండలం దత్తాయపల్లి గ్రామంలో ఉపాధి పని ప్రదేశంలో కూలీల సమస్యలను అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి పనుల్లో సమ్మర్ అలవేల్చులను కొనసాగించాలని ప్రతి పని ముట్టుకు రోజువారీగా 20 రూపాయలు చెల్లించాలని కూలీల డబ్బులు సంవత్సరం నుండి పెండింగ్లో ఉన్న వాటిని వెంటనే చెల్లించాలని వనపర్తి పోస్ట్ ఆఫీస్ నుండి ఉపాధి పని చేసిన 65 మంది కూలీల డబ్బులను రెండు నెలల నుంచి ఇవ్వడం లేదని తక్షణమే పోస్ట్ ఆఫీస్ బాధ్యులు దత్తాయపల్లి గ్రామానికి వెళ్లి వారికి ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు లేదంటే ప్రధాన పోస్ట్ ఆఫీస్ ముందు ధర్నా చేస్తామని ఆయన హెచ్చరించారు ఆయన వెంట గ్రామ సంఘం సభ్యులు పి శివ, సుదర్శన్ ,ఎస్ కాళేశ్వర్, బాలయ్య ఉన్నారు

డబుల్ బెడ్ రూమ్ ఇండ్లపై ..
సమగ్ర విచారణ జరిపించాలని వినతి



నవతెలంగాణ - వనపర్తి రూరల్

డబల్ బెడ్ రూమ్ ఇండ్లపై సమగ్ర విచారణ జరిపించాలని తాసిల్దార్ కు దయానంద్ ముదిరాజ్ వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐదవ వార్డు ఇందిరా కాలనీకి చెందిన పి జ్యోతి అనే మహిళ డబల్ బెడ్ రూమ్ కు దరఖాస్తు చేసుకున్న అధికారులు స్పందించడం లేదని దీనికి గల కారణాన్ని ఎమ్మార్వో యాదగిరి ని అడిగారు దీనికి ఆయన ఆ సమయంలో నేను ఇక్కడ లేనని దీని పై విచారణ చేస్తానని ఆయన అన్నారని తెలిపారు ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం అధికారులు అర్హులైన లబ్ధిదారులను గుర్తించి ఇవ్వాలని అర్హులైన వారిని లిస్ట్ వేసి ఇవ్వాలని ప్రజలందరికీ అందే విధంగా చేయాలని నివాసం లేని నిరుపేదలకు చేత నివ్వాలని ఆయన అన్నారు

రాత్రిపూట పందుల అపహరణ

నవతెలంగాణ - ఆత్మకూరు



ఆత్మకూరు పట్టణంలో ఈ నెల 19 ఆదివారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు ఒక బొలెరో వాహనం తీసుకొని వచ్చి పట్టణ , పరిసరాల ప్రాంతాలలో పందులను ఎత్తుకెళి నట్లు పందుల పోషణ, నిర్వాకుడు నాగరాజు ఒక ప్రకటనలు తెలిపారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దాదాపు 150 వరకు పందులు దొంగిలించబడినట్లు ,ఇటీవల చాలా వరకు పందులు ప్రమాదకర వ్యాధితో చనిపోయిన వాటికి మందులు నివారణతో పోషిస్తున్నట్లు, అయితే ఇటీవల ఒకేసారి 150 పందులు దొంగలించబడడంతో ఆందోళన గురి అవుతున్నట్లు పేర్కొన్నారు."ఫిర్యాదు అందినది" ఆత్మకూరు పట్టణంలో గత ఆదివారం రాత్రి పందులు దొంగిలించబడిన విషయమై ఫిర్యాదు అందినట్లు ఎస్సై నరేందర్ పేర్కొన్నారు.

బెస్ట్ అవైలబుల్ పాఠశాలల్లో ..
ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోండి

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

2024-2025 విద్యా సంవత్సరానికి గాను బెస్ట్ అవైలబుల్ పాటశాలల్లో 3వ, 5వ, 8వ తరగతులలో ప్రవేశానికి దరఖాస్తు చేసుకోవాలని జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి ఎం. శ్రీనివాస్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. గద్వాల జిల్లాలో మొత్తం 5 ఖాళీలు ఉన్నాయని, జిల్లాకు చెందిన గిరిజన విద్యార్థులు మాత్రమే అర్హులు అని , ఈ నెల 21 నుంచి జూన్ 6న సాయంత్రం 5గం. వరకు దరఖాస్తులు స్వీకరించనున్నట్లు పేర్కొన్నారు. ఒక కుటుంబం నుంచి ఒకరికి మాత్రమే అవకాశం ఉంటుందని తెలిపారు. అభ్యర్థి తల్లిదండ్రుల వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతాల వారికీ రూ.1.50 లక్షల లోపు, పట్టణ ప్రాంతాల వారికీ రూ.2లక్షల లోపు ఉండాలన్నారు. కుల, ఆదాయ ధ్రువపత్రాలతో పాటు పుట్టిన తేదీ, స్వస్థలం సర్టిఫికెట్, పాటశాల బోనఫైడ్, ఆధార్ కార్డు, 2 పాస్ సైజ్ ఫోటోలు ఉండాలని చెప్పారు. ధ్రువ పత్రాలపై గెజిటెడ్ అధికారిచే తప్పనిసరిగా అటా స్టేషన్ చేయించాలన్నారు. ఏ ఒక్క సర్టిఫికేట్ లేకున్నా దరఖాస్తు ఫారంలు తిరస్కరించబడునని తెలిపారు. దరఖాస్తు ఫారంలు గిరిజన బాలుర వసతి గృహం గద్వాల్‌లో, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కార్యాలయం వనపర్తి రూమ్ నెం.118 జిల్లా కలెక్టర్ కార్యాలయంలో లభిస్తాయని పేర్కొన్నారు. దరఖాస్తు ఫారాలను అభ్యర్థులు గద్వాల బాలుర వసతి గృహం లేదా జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కార్యాలయం వనపర్తి రూమ్ నెం.118 జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జూన్ 6వ తేదీ సాయంత్రం 5గంటలలోపు అందజేయాలనిఅన్నారు. మిగితా వివరాలకు సెల్ నెం. 6301358738, 83099183353 సంప్రదించాలని కోరారు.

నేడు జెడ్పీ సర్వసభ్య సమావేశం

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

జిల్లా ప్రజా పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం బుధవారం ఉదయం 10.30 గంటలకు జిల్లా ప్రజా పరిషత్ జోగుళాంబ గద్వాల (పాత మండల పరిషత్ భవనం) సమావేశ మందిరంలో జిల్లా పరిషత్ చైర్ పర్సన్ కే. సరిత అధ్యక్షతన నిర్వహించడం జరుగుతుంది. మీడియా ప్రతినిధులు ఈ సమావేశంలో పాల్గొనాలని కోరారు.

బాల్య వివాహాలు అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలి : కలెక్టర్





నవతెలంగాణ - వనపర్తి రూరల్

బాల్యవివాహాలను అరికట్టేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తేజస్ నందులాల్ పవర్ సంబంధిత అధికారులకు ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ ఛాంబర్‌లో అదనపు కలెక్టర్ లోకల్ బాడీ సంచిత్ గంగ్వార్ తో కలిసి బాల్యవివాహాల నిర్మూలనపై సంబంధిత శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బాల్యవివాహాలను పూర్తిస్థాయిలో అరికట్టేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మండల, గ్రామ స్థాయిలో కళాజాత బృందాల ద్వారా ప్రత్యేక పాటలతో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ప్రతి గ్రామంలో కమిటీల సమావేశాలు నిర్వహించాలని, బాల్య వివాహాలకు సంబంధించిన ఘటనలు ఏవైనా ముందుగా దృష్టికి వస్తే వాటిని అరికట్టి బాలికలకు ప్రత్యేక షెల్టర్ కు తరలించే ఏర్పాట్లు చేయాలని అదేవిధంగా వారికి కౌన్సెలింగ్ నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీబాయి డీ.ఎస్.పీ వెంకటేశ్వర్లు , ఆర్డీఓ పద్మావతి, డిప్యూటీ డీఎంహెచ్ఓ శ్రీనివాసులు, సీడీపీఓ , సూపర్వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన కలెక్టర్ ..

వనపర్తి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆస్పత్రిలో వైద్య సిబ్బంది ఎల్లవేళలా అందుబాటులో ఉండి రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. ఆసుపత్రికి ప్రతిరోజు రోగులు ఎంతమంది వస్తున్నారని.. ఇన్ పేషెంట్స్ గురించి వాకాబు చేశారు. ఆసుపత్రికి వచ్చిన రోగులకు ల్యాబ్లో పరీక్షలు చేసిన అనంతరం ప్రింటెడ్ రిపోర్టులు సకాలంలో అందజేయాలని ఆదేశించారు. అనంతరం ఫార్మసీ స్టోర్ను పరిశీలించారు .మందుల నిల్వలు సరిగా ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. మందుల నిల్వలను సరిగ్గా మైంటైన్ చేయాలని సూచించారు. ఆస్పత్రికి సంబంధించిన వైద్య సౌక ర్యాలపై సూపరింటెండెంట్ ను అడిగి తెలుసుకున్నారు . రోగులకు మెరుగైన వైద్యం అందించడం కోసం అవసరమయ్యే పరికరాలను అందుబాటులో ఉంచాలని సూచించారు. ఆయన వెంబడి పెబ్బేర్ తహసీల్దార్ లక్ష్మి , ఆర్ఐ రాఘవేంద్ర ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రంగనాథరావు, సీనియర్ ఆర్ఎంఓ డాక్టర్ రవిశంకర్, డాక్టర్ ప్రభాకర్, అధికారులు పాల్గొన్నారు.

పకడ్బందీగా ఇంటర్ అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షలు నిర్వహించాలి

- ఇంటర్మీడియట్ జిల్లా అధికారి మద్దిలేటి

నవతెలంగాణ - వనపర్తి రూరల్



ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా విద్యార్థులకు ఎలాంటి సమస్య లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని ఇంటర్మీడియట్ జిల్లా అధికారి మద్దిలేటి అన్నారు మంగళవారం ఇంటర్మీడియట్ పరీక్షల దృష్ట్యా ప్రభుత్వ జూనియర్ కళాశాల బాలుర సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పరీక్షలు మే 24 నుంచి జూన్ ఫస్ట్ వరకు జరుగుతాయని జిల్లాల మొత్తం 13 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని మొదటి సంవత్సరం విద్యార్థులు 3 9 7 8, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 2156 మొత్తం విద్యార్థులు 6131 గా ఉన్నారని పరీక్షలు సజావుగా జరుగు విధంగా అన్ని ఏర్పాట్లు చేయాలని సీఎస్ డీఓఎస్ లకు ఆదేశించారు. విద్యార్థులకు తాగునీటి సమస్య లేకుండా చూడాలని, మెడికల్ హెల్త్ అసిస్టెంట్‌ను కూడా ఏర్పాటు చేయాలని , ఉదయం 8:30 లోపల విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని మధ్యాహ్నం 2గంటల లోపల పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని, ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు పరీక్ష నిర్వహించబడుతుందని మధ్యాహ్నం రెండు గంటల 30 నుంచి ఐదు గంటల 30 వరకు పరీక్షలు జరుగుతాయని పరీక్షా కేంద్రాలలో విద్యార్థులు మాస్ కాపీలకు పాల్పడకూడదని ఫ్లయింగ్ స్కార్స్ సీట్టింగ్స్ స్కార్స్ ఏర్పాటు చేశామని జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించాలని ఎలాంటి అవకతవకలు జరగకుండా చూడాలని ఆయన అన్నారు ఈ సమావేశంలో డీఈసీ మెంబర్స్ కే ప్రకాశం శెట్టి కే శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

వీల్‌చైర్ అందించి ఆదుకోండి సారూ..

- వికలాంగులు గుండు నాయక్ శాంతమ్మ



నవతెలంగాణ - పానగల్

కలెక్టర్ సారూ.. వీల్ చైర్ అందించి ఆదుకోవాలని వికలాంగులు గుండు నాయక్, శాంతమ్మ మొరపెట్టుకున్నారు. పాన్గల్ మండలం తెల్ల రాళ్లపల్లి తండాకు చెందిన వికలాంగులు గుండునాయక్, శాంతమ్మకు మెడికల్ కార్యాలయం నుంచి సదరపు సర్టిఫికెట్ ఇవ్వడం జరిగిందని, గుండు నాయక్ 75 శాతం, శాంతమ్మ 65 శాతం సదరపు సర్టిఫికెట్ జారీ చేశారు. దాదాపు 8 సంవత్సరాలు కిందట సర్టిఫికెట్ అందించినట్లు పేర్కొన్నారు. అప్పటి నుంచి వీల్ చైర్ అందించాలని వనపర్తి జిల్లా వికలాంగుల కార్యాలయంలో వీల్ చైర్ దరఖాస్తు పెట్టుకున్నట్లు వారు వివరించారు. గుండు నాయక్ ఆలన పాలన చేసుకునే వారు ఎవ్వరు లేరని, కుటుంబమంతా వికలాంగులుగా మారారు. భార్య, కుమారుడు వికలాంగులుగా మారి ఆలన పాలన చూసుకునేవారు లేక ప్రభుత్వం నుంచి వారికి ఇలాంటి సాయం అందించకపోవడంతో కుమారుడు, సోమ్లా నాయక్ భార్య మంగమ్మ గత రెండు సంవత్సరాల కిందట మరణించినట్లు పేర్కొన్నారు. గుండు నాయక్ శరీరం సహకరించకపోవడంతో ఇంటి దగ్గరనే మంచం మీద పడి ఉండడంతో గ్రామస్తులంతా భోజనం పెట్టి సహకరిస్తున్నారని , బయటికి పోవాలన్న శరీరం సహకరించకపోవడం తో వీల్ చైర్ అందించాలని వనపర్తి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో దరఖాస్తు పెట్టుకోవడం జరిగిందని తెలిపారు. ఇప్పుడు అప్పుడు అంటూ ఇస్తామని అధికారులు కాలయాపన చేస్తున్నారే తప్పా వీల్ చైర్ ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. శాంతమ్మ 65శాతం మెడికల్ సర్టిఫికేట్ సదరపు క్యాంపు నుంచి పొందడం జరిగిందని, ఆమె కూడా ఎవరూ లేరు వీల్ చైర్ కావాలని దరఖాస్తు పెట్టుకున్నట్లు వివరించారు. దిక్కులేని వారికి వీల్ చైర్ అందించి ఆర్థిక సాయం అందించి ఆదుకోవాలని వికలాంగులు గుండు నాయక్, శాంతమ్మ కోరుతున్నారు. ప్రభుత్వం నుంచి వీల్ చైర్ అందించకపోతే ఆత్మహత్యలే తప్పా వేరే దారి లేదని కన్నీరు పెట్టుకుంటూ తమ బాధను వ్యక్తం చేశారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి తమను ఆదుకోవాలని కోరారు.

నిర్ణీత గడువులోపు ధాన్యం కొనుగోలు చేయాలి : కలెక్టర్

వనపర్తి రూరల్ :నిర్దీత గడువులోగా వరి ధాన్యం కొనుగోలను వేగంగా పూర్తి చేయాలని కొనుగోలు చేసిన వెంటనే ధాన్యాన్ని మిల్లులకు తరలించాలని కలెక్టర్ తేజస్ నందు పవన్ సంబంధిత అధికారులకు ఆదేశించారు మంగళవారం నాడు పెబ్బేరు మండలంలోని గుమ్మడం గ్రామ శివారులో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అకాల వర్షం సూచనల నేపథ్యంలో రైతులకు ఇబ్బందులు లేకుండా రైతుల పండించిన ధాన్యాన్ని సేకరించాలని, రైతులకు టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని , గన్నీ బ్యాగులు, లారీల కొరత లేకుండా చూడాలన్నారు. రైతులు కేంద్రాలకు తెచ్చిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని అన్నారు. ధాన్యం కొనుగోలు చేసిన తర్వాత వెంటనే ట్యాబ్ ఎంట్రీ చేసి రెండు రోజుల్లోనే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇప్పటివరకు తరలించిన ధాన్యం వివరాలు ఇంకా నిల్వ ఉన్న వివరాలను ఆయన అడిగి తెలుసుకున్నారు.

సీఎంఆర్ ధాన్యాన్ని వేగంగా అందజేయాలి ..

పెయింటింగ్ లో ఉన్నటువంటి సీఎంఆర్ ధాన్యాన్ని రైస్ మిల్లర్లు త్వరగా అందించాలని ఆయన ఆదేశించారు మంగళవారం నాడు పెబ్బేరు మండలం



రంగాపురం శివారులోని అయ్యప్ప రైస్ మిల్లును ఆయన పరిశీలించారు పెండింగ్ సీఎం ఆర్ ధాన్యాన్ని వేగంగా అందించాలని ఆయన ఆదేశించారు

రాజీవ్ గాంధీకి ఘన నివాళి





నవతెలంగాణ - వనపర్తి రూరల్

భారత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతిని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వనపర్తి జిల్లా కేంద్రంలోని నందీ హిల్స్‌లో మంగళవారం ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ చందర్ మాట్లాడుతూ మన భారతదేశానికి ఆరవ ప్రధానమంత్రిగా పనిచేశాడని, ఈయన ఇందిరాగాంధీ ఫిరోజ్ గాంధీల పెద్ద కుమారుడని నెహ్రూ కుటుంబం నుంచి మూడవ వాడని ఈయన తల్లి ఇందిరాగాంధీ 1984 అక్టోబర్ 31న మరణించడంతో ప్రధానమంత్రిగా ఉన్నాడని 1989 డిసెంబర్ 2న సాధారణ ఎన్నికల్లో పరాజయం పొందారని అన్నారు. 40 సంవత్సరాల వయసులో ప్రధానమంత్రి అయిన రాజీవ్ గాంధీ భారత ప్రధానమంత్రి పదవి నిర్వహించిన వారిలో అతిపిన్న వయసుడని అన్నారు. ఈయనను శ్రీలంక దేశానికి చెందిన తమిళ ఎల్ టి టి ఈ తీవ్రవాదులు మానవ బాంబు దాడిచేసారనీ ఈ బాంబు దాడిలో ఆయన మరణించాడని పేర్కొన్నారు. మే 21 జాతీయ తీవ్రవాద వ్యతిరేక దినోత్సవంగా నిర్వహించడం జరుగుతుందని అన్నారు. సాంకేతిక విప్లవంతో భారతదేశ అభివృద్ధిని గురుకుల పెట్టించి దేశంకోసం ప్రాణాలు ఇచ్చిన వ్యక్తి భారతరత్న స్వర్గీయ రాజీవ్గాంధీని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్ లక్కాకుల సతీష్, మున్సిపల్ కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పెబ్బేరు: మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ 33 వ వర్ధంతి సందర్భంగా పెబ్బేరు మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక సుభాష్ చౌరస్తాలో అయన చిత్ర పటానికి పూలమాలలు వేసి మండల కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ యువకులకు 18 సంవత్స రాలకు ఓటు హక్కును కల్పించారని, ప్రస్తుతం మనం ఉపయో గిస్తున్న కంప్యూటర్ రంగంలో ఎన్నో విప్లవత్మాక మార్పు లకు శ్రీకారం చుట్టారని పిన్నా వయసులో ప్రధానిగా సేవ చేసిన రాజీవ్ గాంధీ ఉగ్రవాదుల చేతుల్లో హతమా య్యారని అన్నారు. ఈ కార్యక్రమం లో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్ సాగర్, జిల్లా ఎస్సీ సెల్ మాజీ అధ్యక్షులు గంధం రాజశేఖర్, జిల్లా ఎస్సీ సెల్ నేత దూపం సర్వేష్, మండల సీనియర్ నాయకులు దయాకర్ రెడ్డి, కౌన్సిలర్ అశ్విని సత్యా నారాయణ, టౌన్ ఉపాధ్యాక్ష్యులు సునీల్ కుమార్, మాజు డైరెక్ట్ రాములు,ఎస్సీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి వెంకటేష్, నాయకులు వినయ్, శివ, ఎల్లారెడ్డి, శివసాయి, నేష నరసింహ, రాము, వడ్డే అంజి, శ్రీను, రాజు పాల్గొన్నారు.

ఆత్మకూరు : ఆత్మకూరు పట్టణంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు దివంగత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటాన్ని ఏర్పాటు చేసి, పూలదండ చేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సాంకేతిక టెక్నాలజీ విప్లవాన్ని భారతదేశానికి ,ఐటీ టెలికం మరియు అంతరిక్ష పరిశోధన రంగాలలో ప్రపంచంలో నేడు భారతదేశాన్ని అగ్రగామిగా నిలిచేందుకు ఆయన పునాదులు వేశారని తెలిపారు . ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పరమేష్, పట్టణ అధ్యక్షులు నల్లగొండ శ్రీనివాసులు, మండల మాజీ అధ్యక్షులు రహమతుల్లా, నియోజకవర్గ నాయకులు తులసిరాజు, వంశీ ,యాదయ్య, గడ్డం శ్రీనివాసులు, విష్ణువర్ధన్ రెడ్డి, దస్తగిరి , నాగేంద్రం,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ధరూర్ :గద్వాల జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి జెడ్పీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇన్‌చార్జీ సరిత తిరుపతయ్య, మున్సిపల్ చైర్మన్ బీ.ఎస్.కేశవ్ కాంగ్రెస్ నాయకులతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ దేశానికి దిశ నిర్దేశం చూపిన మార్గదర్శకుడని, ఆధునిక భారతదేశానికి పునాథులు వేసి, అణగారిన బతుకుల్లో వెలుగులు నింపి ఆఖరి క్షణం వరకు దేశం కోసమే బతికిన మహనీయుడని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్ర మంలో కాంగ్రెస్ నాయకులు మధుసూదన్ బాబు, లత్తిపురం వెంకట్రా మిరెడ్డి, మహ్మద్ ఇసాక్, అమరావాయి కృష్ణారెడ్డి, శెట్టి ఆత్మకూరు లక్ష్మణ్, గోనుపాడు శ్రీనివాస్ గౌడ్, అల్వాల రాజశేఖరరెడ్డి, మహేష్, జనార్దన్, నాగశంకర్, స్వామి నాయుడు, పాతపాలెం ఆనంద్ గౌడ్, ధరూర్ కుర్వ శ్రీనివాసులు, డీ.ఆర్.శ్రీధర్, గువ్వల గోపాల్, ఉప్పేరు సూబాస్, బ్రహ్మానంద రెడ్డి, కరాటే సత్యం, కీఫాయిత్, మ్యాడం రామకృష్ణ, షాష, రాము యాదవ్, కమ్మరి రాము, మేస్త్రీ కృష్ణ, నాగరాజు, గంజి రాము పాల్గొన్నారు.





నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
3
నాగర్‌కర్నూల్
బుధవారం | మే 21, 2024 | www.navatelangana.com



కంపచెట్ల తొలగింపు

నవతెలంగాణ - కొల్లాపూర్ రూరల్

కొల్లాపూర్ పట్టణ పరిధిలో గల 12వ వార్డులో కంప చెట్లను తొలగించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ పబ్బ హైమావతి ఎల్లగౌడ్ మాట్లాడుతూ కాలనీలో ఇబ్బడి ముబ్బడిగా పెరిగిన కంపచెట్ల వల్ల ప్రజలకు ఇబ్బందులు తలెత్తకూడదని రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆదేశాల మేరకు కంప చెట్లను తొలగించి శుభ్రం చేయిస్తున్నామన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కురుమూర్తి, రాజు, శివుడు, భాష, కురుమూర్తి, రాము, మధు, కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.

మహేష్ కుటుంబానికి క్లాస్‌మెట్స్ చేయూత



నవతెలంగాణ - వెల్దండ

మండల పరిధిలోని కొట్ర గ్రామానికి చెందిన వసంతపు మహేష్ యాదవ్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. దీంతో మహేష్ కుటుంబానికి తన తోపాటు వెల్దండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి బాల్య మిత్రులు చేయుతనదించారు. మంగళవారం కొట్ర గ్రామంలో మహేష్ కుటుంబాన్ని పరామర్శించి క్లాస్‌మేట్స్ అందరూ కలిసి పోగు చేసిన రూ .27వేలు నగదును భార్య స్వప్నకి అందజేసి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పదో తరగతి బాల్య మిత్రులు మట్ట చంద్రకాంత్, కొండల్ యాదవ్, సాయిబాబు, గణేష్ గౌడ్, వెంకటేష్, రాఘవేందర్, ప్రవీణ్ కుటుంబ సభ్యులు రిషివర్ధన్, జ్ఞానేశ్వర్, తదితరులు ఉన్నారు.

ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు



నవతెలంగాణ - వెల్దండ

రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్‌రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం ఆయన జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యకర్తలు అందరూ కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. అలాగే పెద్దాపూర్ గ్రామ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గోలి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుక నిర్వహించారు. అంతకుముందు వెల్దండ ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు బీఆర్ఎస్ నాయకులు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పుట్ట రామ్ రెడ్డి, అనిల్ కుమార్, సింగిల్ విండో డైరెక్టర్ శేఖర్, నాగులు నాయక్, నాయకులు చల్లా మధుసూదన్ రెడ్డి, ఆనంద్, శంకర్ నాయక్, ప్రభాకర్, కొండల్ యాదవ్, నరసింహ, శ్రీను, అశోక్, శేఖర్, సోమయ్య, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్‌ని కలిసిన నాబార్డ్ డీడీఎం మనోహర్ రెడ్డి



నవతెలంగాణ - కందనూలు

జిల్లా కలెక్టరేట్‌లోని కలెక్టర్ చాంబర్‌లో మంగళవారం జిల్లా కలెక్టర్ ఉదయ్ కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన నాబార్డ్ డీడీఎం మనోహర్ రెడ్డి నాబార్డ్ తరఫున జిల్లాకు గ్రామీణాభివృద్ధి వ్యవసాయ అభివృద్ధి కోసం అధిక మొత్తంలో రుణాలు అందేలా చూడాలని కలెక్టర్‌ను కోరారు.

కానరాని పల్లె వెలుగు బస్సు

- ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలు



నవతెలంగాణ - వంగూరు

కల్వకుర్తి నుండి ఉమ్మాపూర్, డిండి వెళ్లే పల్లె వెలుగు బస్సు ఎప్పుడు వస్తుందో ఎప్పుడు బంద్ అవుతుందో ఎవరికీ తెలియని పరిస్థితి ఏర్పడుతుందని ప్రజా సంఘాలు, బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి సిలువేరు సైదులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వంగూరు మండలంలోని తిప్పారెడ్డిపల్లి, గాజరా, నిజాంబాద్, ఉమ్మాపూర్, ఉప్పలపాడు, మాచినోనిపల్లి, వెంకటాపూర్ గ్రామాల ప్రజలకు రాకపోకలకు ఇబ్బంది అవుతుందన్నారు. సీఎం మండలంలో ఇలాంటి పరిస్థితి ఏర్పడితే ఎట్లా అని ప్రశ్నిస్తున్నారు. విద్యార్థులు బస్సు వస్తేనే చదువుకోవడానికి పాఠశాలకు వెళ్లాలి. కానీ బస్సు రాని రోజు ఇన్ని గ్రామాల విద్యార్థులు బడి బందు చేసుకోవాలి. లేకపోతే కాలినడక తప్పడం లేదని విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. ఐదు, ఆరు గ్రామాల ప్రజలు అక్కడ డిండి ఇక్కడ కల్వకుర్తి వెళ్లాలంటే బస్సు వస్తే తప్ప ఎక్కడికి వెళ్లలేని పరిస్థితి ఏర్పడుతుందని మా గ్రామాలకు బస్సు రావడానికి అధికారులు కానీ, పాలకులు కానీ పట్టించుకోవడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని ప్రజలు వాపోతున్నారు. టూ వీలర్ ఫోర్ వీలర్ ఉన్న ఎక్కడికైనా సజావుగా వెళ్లి వస్తున్నారు. ఏ వాహనాలు లేని మా కష్టాలు ఎవరికి తెలియడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బస్సు రాకపోతే మా విద్యార్థుల చదువులు కొనసాగేదెట్లా అని ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు ప్రజాప్రతినిధులు చొరవ తీసుకొని బస్సు నడిపే విధంగా చర్యలు తీసుకోవాలని పలువురు కోరారు.

షీ-టీంపై విద్యార్థులకు అవగాహన



నవతెలంగాణ - నాగర్‌కర్నూల్ రూరల్

జిల్లా కేంద్రంలోని కొన్ని స్థానిక కంప్యూటర్ ఇన్స్టిట్యూట్‌లకు శిక్షణ నేర్చుకొనుటకు వచ్చే విద్యార్థిని, విద్యార్థులను అడిషనల్ ఎస్పీ సీహెచ్. రామేశ్వర్ సమావేశపరచి, షీ-టీంపై అవగాహన సదస్సు నిర్వహించారు. కంప్యూటర్ ఇన్‌స్ట్యూట్లకు వచ్చే అమ్మాయిలను కొందరు ఆకతాయిలు మాయ మాటలతో నమ్మించి వేధింపులకు గురి చేసిన, మోసాలకు పాల్పడినా కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. అలాగే సీఎస్ఆర్ స్కూల్ నందు కంప్యూటర్ శిక్షణలకు వచ్చే మగ పిల్లలకు షీ-టీంపై అవగాహన కలిగిస్తూ, పోలీస్ అంటే ఫ్రెండ్లీ పోలీస్ అని పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లి పిల్లలకు పోలీస్ స్టేషన్‌లో ఎవరెవరు ఉంటారు. వారి విధి విధానాలు ఏమిటో అడిషనల్ ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో షీ-టీం ఏఎస్ఐ విజయలక్ష్మి, షీ-టీం సభ్యులు వెంకటయ్య, మల్లేష్, నాగర్‌కర్నూల్ టౌన్ ఎస్ఐ గోవర్ధన్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

వరి ధాన్యం కొనుగోలులో దళారులే ముందంజ

- తేమ పేరుతో రైతులకు తప్పని నిరీక్షణ
- కొనుగోలు కేంద్రాలలో కనీస వసతులు కరువు
- వానలొస్తాయని భయం
- దళారులపై చర్యలేవి?





> 'దేశానికి రైతు వెన్నెముక అంటారు. రైతుకు వెన్నెముక గిట్టుబాటు ధర, సకాలంలో పంటను కొనుగోలు కేంద్రంలో మారకం చేసుకోవడం.. అనుకుంటాడు రైతు. అలాంటి రైతన్న ధాన్యం రాసిన కళ్ళంలో ఆరబోసి అటు ఆకాశం వంక ఇటు ధాన్యం వంక పదేపదే చూస్తుంటాడు. మబ్బులు పడితే ఆందోళన చెంది ఎండలు కాస్తే సంతోషపడి రాత్రి పగలు కాపలా కాస్తాడు. ధాన్యం తేమ పోయి బస్తాలకెత్తి కాంటా అయ్యిందంటే.. పడిన శ్రమనంత మరిచిపోయి హమ్మయ్య.. అంటూ సంతోషపడిన రైతులెందరో? ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో ఆంక్షలు మరియు దళారుల చేతుల్లో అనేక కారణాలతో రైతులు తిప్పలు పడుతున్న వైనం' నవతెలంగాణలో..

నవతెలంగాణ - బల్మూరు

మండల పరిధిలోని సాగునీటి వనరుల గ్రామాలైన కొత్తపల్లి తుమ్మనపేట, జినుకుంట, గట్టు తుమ్మెన్, మంగళ కుంటపల్లి, మహదేవ్ పూర్, పోలేపల్లి, ఇప్పకుంట గ్రామాలే కాక లింగాల మండలం, తెలకపల్లి మండలంలోని గ్రామాలతో పాటు వరి పండించిన రైతులు మండల పరిధిలోని తుమ్మన పేట గ్రామంలోని పీఏసీఎస్ కొండనాగుల శాఖ నిర్వహిస్తున్న కొనుగోలు కేంద్రానికి వరి ధాన్యాన్ని తెస్తుంటారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రంలో తేమ పేరుతో రైతులను నిరాశపరచడంతో.. ఇదే అదునుగా దళారులు తమ దందాను యదేచ్ఛగా కొనసాగిస్తున్నారని ఆయా గ్రామాల ప్రజలు రైతులు ఆరోపిస్తున్నారు. కొనుగోలు కేంద్రానికి వచ్చిన ధాన్యం పట్ల గతంలో కూడా అనేక సందర్భాలలో దళారుల దందా గురించి ప్రజలు అధికారుల దృష్టికి తెచ్చినప్పటికీ సంబంధిత అధికారులు మాత్రం ఎలాంటి చర్యలు తీసుకోలేదని విచారం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుత సీజన్లో కూడా కొనుగోలు కేంద్రానికి వచ్చిన ధాన్యం కాస్త దళారుల చేతుల్లో పడి పోతుందని వాపోయారు. కొనుగోలు కేంద్రంలోని అనేక కారణాల చేత.. దళారులు కూడా అదే ధరకు కొంటామని తూకాలలో మోసాలకు పాల్పడుతున్నారని ఆరోపిస్తున్నారు. తేమశాతం పేరుతో కొనుగోలు కేంద్రంలో రైతులకు రోజుల తరబడి తిప్పలు తప్పడం లేదని నిరీక్షణ ఎదురుచూపులు పడుతున్నామని పలువురు రైతులు విచారం వ్యక్తం చేస్తున్నారు. రోజుల తరబడి కొనుగోలు కేంద్రంలో ధాన్యానికి కాపలా ఉండవలసి వస్తుందని ఎప్పుడూ వర్షం పడుతదో అనే భయంతో కాపలా కాస్తుంటామని తెలిపారు. పూర్తిగా ఆరిన ధాన్యం బస్తాల సమయంలో చిన్నపాటి వర్షం పడిన తేమ శాతం పేరుతో మళ్లీ ధాన్యాన్ని కాంటాక్ట్ చేయరని దీంతో మళ్లీ ధాన్యాన్ని ఆరబెట్టవలసి వస్తుందని వాపోయారు. ఆదివారం రోజున సెలవు ఉండడంతో గ్రామంలో దళారులు యదేచ్ఛగా ఇంకా ఎక్కువగా ధాన్యాన్ని కొనుగోలు చేస్తుంటారని రైతులు తెలిపారు. తుమ్మనపేట పీఏసీఎస్ కొనుగోలు కేంద్రంలో రైతులు తెచ్చిన ధాన్యానికి ఆరవేసుకునేందుకు కనీస వసతులు లేవని రైతులు వాపోయారు. ధాన్యం ఆరబోసేందుకు స్థలం సరిపోక ఎక్కడబడితే అక్కడ కవర్ల పోసి ఆరబెడుతున్నామని తెలిపారు. పీఏసీఎస్ కొనుగోలు కేంద్రంలో కనీస వసతులు కల్పించి ధాన్యాన్ని ఆరబోసేందుకు సరైన ఏర్పాట్లు చేయాలని ఆయా గ్రామాల రైతులు కోరుతున్నారు. ప్రస్తుతం తప్పుడు వానలు కురిసే ప్రమాదం ఉందని ధాన్యం ఎక్కడ తడుస్తుందోనని భయం భయంగా ఉంటున్నామని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. వానలు వస్తే ధాన్యం తడిసి తేమ శాతం మళ్ళీ యధావిధిగా వచ్చే ప్రమాదం ఉందని మళ్లీ ధాన్యం ఆరబెట్టాలంటే సమయం పడుతుందని ఇప్పటికే రోజుల తరబడి ఆరబెడుతున్నామని రైతులు వాపోయారు. కొనుగోలు కేంద్రం సిబ్బంది స్పందించి త్వరగా ధాన్యాన్ని కొనాలని వానలు వస్తే మా పరిస్థితి అంతే సంగతి అంటూ వాపోతున్నారు. వరి ధాన్యం కొనుగోలులో ఏదేచ్ఛగా విచ్చలవిడిగా దళారులు ధాన్యం కొనుగోలు చేస్తూ ఉన్నప్పటికీ సంబంధిత అధికారులు మాత్రం చర్యలు తీసుకోవడంలో విఫలమవుతున్నారు. ఎందుకని ఆయా గ్రామాల రైతులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు ప్రభుత్వం స్పందించి దళారులపై చర్యలు తీసుకొని దళారుల దందాను బంద్ చేయాలని రైతులు కోరుతున్నారు.



ఇంటర్ అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు

- జిల్లా అదనపు కలెక్టర్ సీతారామారావు



నవతెలంగాణ - కందనూలు

ఈ నెల 24 నుండి జూన్ 3 వరకు నిర్వహించనున్న ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షలను పగడ్బందీగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ సీతారామారావు అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని అదనపు కలెక్టర్ తన ఛాంబర్‌లో ఇంటర్మీడియట్ పబ్లిక్ అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షపై సంబంధిత విభాగాలతో నిర్వహించిన సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 24 నుండి జూన్3 వరకు నిర్వహించనున్న ఇంటర్మీడియట్ సప్లమెంటరీ పరీక్షలకు పగడ్బందీగా ఏర్పాట్లను చేయాలని ఆదేశించారు. పరీక్షలు రెండు సెషన్లలో జరుగుతాయని, ప్రతీరోజు ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు, తిరిగి 2.30గంటల నుండి సాయంత్రం 5.30గంటల వరకు కొనసాగుతాయన్నారు. ప్రశ్నాపత్రాలను ఆయా రూట్‌ల వారీగా పోలీసు బందోబస్తు మధ్య తీసుకెళ్లాలన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేస్తూ, తగిన పోలీసు బందోబస్తు ఉండేలా చూడాలన్నారు. పరీక్షలు జరిగే సమయంలో పరిసర ప్రాంతాల్లోని జిరాక్స్ సెంటర్‌లను మూసిఉంచాలని ఆదేశించారు. వేసవి తీవ్రత దృష్ట్యా ప్రతి పరీక్షా కేంద్రంలోనూ తప్పనిసరిగా రక్షిత మంచినీటి వసతి అందుబాటులో ఉంచాలని, పరిశుభ్రమైన వాతావరణం నెలకొనేలా చర్యలు తీసుకోవాలన్నారు. తగినంత గాలి, వెలుతురు ఉండేలా చూసుకోవాలని సూచించారు. ఓఆర్ఎస్ ప్యాకెట్లు, ఫస్ట్ ఎయిడ్ కిట్లతో ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలను ఎగ్జామ్ సెంటర్లలో అందుబాటులో ఉంచాలన్నారు. పరీక్షలు కొనసాగే సమయాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడకుండా చూడాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. విద్యార్థులకు రవాణా పరంగా ఎలాంటి అసౌకర్యం కలుగకుండా పరీక్షా సమయాలకు అనుగుణంగా బస్సులు నడిపేలా చర్యలు తీసుకోవాలని ఆర్టీసీ అధికా రులకు సూచించారు. విద్యార్థులు ఎలాంటి ఆందోనళకు గురి కాకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసేలా ఆయా శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. జిల్లాలో 6,548 మంది విద్యార్థులు హాజరుకానుండగా, మొదటి సంవత్సరం 4,037 మంది విద్యార్థులు, ద్వితీయ సంవత్సరం 2,511, ఇంటర్మీడియట్ పబ్లిక్ అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షలు రాస్తున్నారని ఆయన తెలిపారు.

నాగర్‌కర్నూల్ జిల్లా పరిధిలో 21 పరీక్ష కేంద్రాలను చేశామని, ప్రతి పరీక్ష కేంద్రానికి ఒక చీఫ్ సూపరింటెండెంట్, ఒక డిపార్మెంటల్ అధికారిని నియమించామన్నారు. ఇంటర్మీడియట్ పబ్లిక్ అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షలు సజావుగా జరిగేలా చూడాలని ఇంటర్మీడియట్ విద్యాధికారిని ఆదేశించారు. సమావేశంలో ఇంటర్మీడియట్ నోడల్ అధికారి వెంకటరమణ, వివిధ శాఖలకు చెందిన అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ కార్యాలయాల పనితీరు పరిశీలించిన కేంద్ర బృందం

నవతెలంగాణ - తెలకపల్లి

మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాల పనితీరును మంగళవారం కేంద్రం నుంచి వచ్చిన స్టడీ టూర్ బృందంలోని ఆరుగురు కేంద్ర ప్రభుత్వ ఏఎస్ఓల బృందం కార్యాలయాల పనితీరును పరిశీలించినట్లు ఎంపీడీవో తెలిపారు. విద్యాశాఖ, ఆరోగ్య శాఖ, వ్యవసాయ శాఖ, పంచాయతీ రాజ్ అండ్ రూరల్ డెవలప్మెంట్ శాఖ, మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం, పోలీస్ శాఖ, అబ్కారీ శాఖ, వెనకబడిన తరగతుల గురుకుల పాఠశాల, బీసీ సాంఘిక సంక్షేమ హాస్టల్, కస్తూర్బా గాంధీ పాఠశాల, లైబ్రరీ అధికారులను వారివారి కార్యాలయాల యందు ముఖాముఖీ కలిసి శాఖా పరమైన పథకాల అమలు, పనితీరు, నిధులు, ఆదాయ, వ్యయాలు, సంక్షేమ పథకాల అమలు, లోటుపాట్ల గురించి తెలుసుకున్నారు వారి వెంట తెలకపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి, కే. వి. భాస్కర్, నజీర్, ఖాసీమ్, ఫర్జానా తదితరులు పాల్గొన్నారు.





సెగ్రిగేషన్ షెడ్లు, డంపింగ్ యార్డ్‌లను పరిశుభ్రంగా ఉంచుకుందాం

- డీఎల్‌పీఓ శ్రీరాములు

నవతెలంగాణ - పెంట్లవెల్లి

మండల కేంద్రంలోని మంచాలకట్ట, మాధవ స్వామి నగర్, ఎంగంపల్లి తండాలోని సిగ్రిగేషన్ షెడ్డులు, డంపింగ్ యార్డులను, పల్లె ప్రకృతి వనాలను మంగళవారం డీఎస్‌పీఓ శ్రీరాములు, ఎంపీవో మనోహర్ పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో ఉండేటటువంటి సెగ్రిగేషన్ షెడ్డులు, డంపింగ్ యార్డులను పారిశుభ్రంగా ఉంచాలని వారు అన్నారు. వీటివల్ల ఎవరికి ఎటువంటి ఇబ్బంది ఉండకుండా ఎప్పటికప్పుడు పరిశుభ్రత అనేది ఎంతో అవసరమన్నారు. వీటి పట్ల నిర్లక్ష్యం వహించకూడదని ఆయన పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. డంపింగ్ యార్డులో ఉన్నటువంటి వ్యర్థాలను వలన ప్రజలకు ఎటువంటి నష్టం వాటిల్లకూడదని వారు అన్నారు. ఈ పరిశీలనలో భాగంగా మాధవస్వామి నగర్‌లో ఉండేటటువంటి పల్లె ప్రకృతి వనాని అంత అందంగా అత్యద్భుతంగా రూపుదిద్దునందుకు పంచాయతీ కార్యదర్శి శ్రవణ్ కుమార్‌ను వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో శ్రవణ్ కుమార్ పంచాయతీ కార్యదర్శి మాధవ స్వామి నగర్, అశ్విని పంచాయతీ కార్యదర్శి మంచాలకట్ట, తదితరులు పాల్గొన్నారు.





ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి



నవతెలంగాణ - కందనూలు

భారతదేశాన్ని సాంకేతిక రంగంలోకి తీసుకెళ్లి 18 సంవత్సరాలకే ఓటు హక్కు కల్పించి యువతను భారత దేశ నిర్మాణంలో భాగస్వామ్యం చేసిన రాజీవ్ గాంధీకి ఉమ్మడి మహబూబ్‌నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ కూచుకుల్ల దామోదర్ రెడ్డి స్వగృహం నందు నివాళులు అర్పించారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని, వారు చూపిన మార్గంలో యువత నడిచి నవ భారత నిర్మాణంలో తోడ్పడాలన్నారు. అనేక అసాంఘిక శక్తులు, దేశ విచ్ఛిన్నానికి మతం, కులం ప్రాంతం పేరుతో ఇబ్బందులు కలిగించే పరిస్థితుల్లో రాజీవ్ గాంధీ దేశ ఐక్యత కోసం ప్రాణాలు అర్పించారన్నారు. వారిని స్ఫూర్తిగా తీసుకొని మనమంతా ముందుకు నడవాలని ఎమ్మెల్సీ తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.



వెల్దండ : రాజీవ్ గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం ఆయన ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ చిత్రపటం ఏర్పాటు చేసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మోతిలాల్, కిసాన్ సెల్ అధ్యక్షులు పర్వత్ రెడ్డి, అలీ, ఎర్ర శ్రీను, కృష్ణ, శ్రీనివాస్ యాదవ్, రమేష్, మల్లేష్, తిరుపతి రెడ్డి, బాక్య, నాగేష్ గౌడ్, నారాయణ, పుల్లయ్య పాల్గొన్నారు.

నేడు జిల్లా సదస్సు



నవతెలంగాణ - ఉప్పునుంతల

మండల పరిధిలోని గ్రామాలలో కొనసాగుతున్న ఉపాధి హామి సీనియార్ మెట్లను క్షేత్ర సహాయకులు, ఫీల్డ్ అసిస్టెంట్‌లుగా గుర్తించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో బుధవారం మధ్యాహ్నం 2గంటలకు సీఐటీయూ కార్యాలయంలో జిల్లా సదస్సు నిర్వహించనున్నట్లు జిల్లా సహాయ కార్యదర్శి చింతల నాగరాజు, సీనియర్ మేటు సాయిబాబు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించాలి

- ఓబీసీ జిల్లా అధ్యక్షులు నిరంజన్ గౌడ్
- స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లను మార్చాలి
- అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం జరిగేలా చూడాలి



నవతెలంగాణ - ఊరుకొండ

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న స్థానిక సంస్థల గ్రామపంచాయతీ ఎన్నికల్లో జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించాలని ఓబీసీ జిల్లా అధ్యక్షులు వాగుల్దాస్ నిరంజన్‌గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం ఊరుకుండ మండల కేంద్రంలో ఆయన నవ తెలంగాణతో మాట్లాడుతూ.. నియోజకవర్గంలో స్థానిక సంస్థల గ్రామపంచాయతీ ఎన్నికల రిజర్వేషన్లు గతంలో ప్రకటించిన విధంగా కాకుండా జనాభా ప్రాతిపదికన గ్రామపంచాయతీ ఎన్నికల్లో రిజర్వేషన్లు కల్పించి అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం చేయాలని ఆయన కోరారు. జనాభాలో బీసీలు సగం రిజర్వేషన్ల వాటాలో సగం కల్పించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రిజర్వేషన్లు మార్చడం వల్ల అందరికీ సమన్యాయం జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు. నియోజకవర్గంలోని మండలాల్లో, గ్రామాల్లో స్థానిక సంస్థల గ్రామ పంచాయతీ ఎన్నికల రిజర్వేషన్లు మార్చాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ప్రజలందరికీ న్యాయం జరిగే విధంగా ప్రభుత్వం రిజర్వేషన్లు ప్రకటించాలని కోరారు. బహుదేవులందరికీ న్యాయం జరగాలంటే రిజర్వేషన్లు జనాభా ప్రకారం కల్పించాలన్నారు. గ్రామపంచాయతీ ఎన్నికల రిజర్వేషన్ల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన కోరారు.

'బెస్ట్ అవేలేబుల్' పాఠశాలలో అడ్మిషన్ కోసం దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ - కందనూలు

2024-25 విద్యా సంవత్సరానికి గాను నాగర్‌కర్నూల్ జిల్లాకు చెందిన గిరిజన బాల బాలికల నుండి 'బెస్ట్ అవేలేబుల్' పాఠశాల యందు అడ్మిషన్ కోసం దరఖాస్తులు కోరబడుచున్నవని జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి నాగర్‌కర్నూల్ జిల్లా కమలాకర్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 3వ తరగతి, 5వ తరగతి, 8వ తరగతి విద్యార్థిని, విద్యార్థులు ఈ పథకానికి అర్హులు. అలాగే నాగర్‌కర్నూల్ జిల్లాలో 3వ తరగతి 10 సీట్లు, 5వ తరగతిలో 6 సీట్లు, 8వ తరగతి 4 సీట్లు, మొత్తం 20 సీట్లు కేటాయించినట్లు నాగర్‌కర్నూల్ జిల్లా వాసి వారై, గిరిజన తెగలకు చెందిన (లంబాడి, చెంచు, ఎరుకల మొదలగు వారు విద్యార్థిని, విద్యార్థులు ఈ క్రింది ధృవీకరణ పత్రాలతో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. గ్రామీణ ప్రాంతం వారికీ సంవత్సర ఆదాయం 1లక్ష 50వేలు, పట్టణ ప్రాంతం వారికీ 2లక్షలు ఆదాయం మించకూడదు. దరఖాస్తులకు మే 21 నుండి స్థానిక జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కార్యాలయం, మన్ననూర్, నాగర్‌కర్నూల్ జిల్లాలో దరఖాస్తు లభించును. దరఖాస్తు సమర్పించుటకు చివరి జూన్ 06 పూర్తి చేసిన దరఖాస్తు లను, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి, కార్యాలయం నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టరేట్ బిల్డింగ్, మొదటి అంతస్తు రూమ్ నెం.ఎఫ్.27 వద్ద, సమర్పించి, రశీదు పొందాలని ఆయన తెలిపారు.

ఆటోను ఢీకొన్న కారు

- పలువురికి తీవ్ర గాయాలుప్త



నవతెలంగాణ - వెల్దండ

మండల కేంద్రంలోని సైసీ దాబా సమీపంలో విత్తన రైతుల ఆటోను కారు ఢీకొన్న సంఘటనలో పలువురికి తీవ్ర గాయాలైన సంఘటన మంగళవారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే.. చారకొండ మండలం పరమటి తండాకు చెందిన 12మంది గిరిజన రైతులు కిరాయి ఆటోలో మహబూబ్‌నగర్ జిల్లా భూత్పూర్ మండల కేంద్రంలో పత్తి గింజలు తీసుకొని తిరుగు ప్రయాణంలో వెల్దండ మండల కేంద్రంలో సైసీ దాబా సమీపంలో ఆకృతి గార్డెన్ వైపు ఆటో మల్లుతుండగా హైదరాబాద్ నుంచి కల్వకుర్తి వైపుగా వస్తున్న జైల్లో వాహనం ఢీ కొట్టింది. దీంతో ఆటోలో ప్రయాణిస్తున్న నినావత్ భాస్కర్, కోర్ర లక్ష్మణ్, గోపాల్, బాల్య సీతారాం, అంజ్యా గోపాల్‌లకు తీవ్ర గాయాలయ్యాయి. గాయాలైన వీరిని వెల్దండ సమీపంలోని ఆస్పత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. జైల్లో వాహనం కల్వకుర్తి పట్టణానికి చెందిన వారిదిగా సమాచారం.

నారాయణపేట - కొడంగల్ ఎత్తిపోతల సర్వే పనులు



నవ తెలంగాణ - ఊట్కూర్

నారాయణపేట జిల్లా రైతులకు సాగు, తాగునీరు అందించే జీఓ 69 నారాయణ పేట - మక్తల్ - కొడంగల్ ఎత్తిపోతల పథకం సర్వే పనులను జల సాధన సమితి జిల్లా కో కన్వీనర్ హెచ్. నర్సింహా సర్వే చేస్తున్న వారిని అడిగి తెలుసుకున్నారు. ఈ ఎత్తిపోతల సర్వే జూరాల ప్రాజెక్టు నుంచి కొడంగల్ వరకు పూర్తి చేసినట్లు అధికారులు చెప్పారని అన్నారు. గత మూడు నెలల నుంచి ఈ సర్వే చేస్తున్నారని చెప్పారు. ఊట్కూర్ చెరువు చుట్టూ మూడు టీంలు ఐదు రోజుల నుంచి ఊట్కూర్ ట్యాంక్ సంబంధించి సర్వే చేస్తున్నట్లు తెలిపారు. ఈ జీఓ జారీ చేసి మే 23కు పది సంవత్సరాలు పూర్తవుతుందని అన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ ఎత్తిపోతల పనులు రెండు సంవత్సరాలలో పూర్తి చేసి సాగు,తాగునీరందిస్తాం అని పేర్కొనడంతో జిల్లా రైతుల పక్షాన ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

ఎల్ఓసీ అందజేత



నవ తెలంగాణ - ధరూర్

గద్వాల నియోజకవర్గంలోని కేటిదొడ్డి మండలం మైలగడ్డ గ్రామానికి చెందిన వంశీ లకు రూ.1.65.000/ లక్ష అరవై ఐదు వేల రూపాయల ఎల్ ఓసీని జెడ్పీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇన్‌చార్జీ సరిత లబ్ధిదా రులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ అనారోగ్యంతో బాధపడుతూ ఆర్థికంగా వైద్య సేవలకుగాను ఇబ్బంది లేకుండా వైద్యం అందించే విధంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహాయం కింద ఎల్ఓసీ అందజేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బీ.ఎస్.కేశవ్, కాంగ్రెస్ నాయకులు మధుసూదన్ బాబు, లత్తిపురం వెంకట్రామిరెడ్డి, అల్వాల రాజశేఖరరెడ్డి, ఆనంద్ గౌడ్, నాగ శంకర్, ఎంపీటీసీ మహేష్, ధరూర్ కుర్వ శ్రీనివాసులు, డీ.ఆర్.శ్రీధర్, చింతలన్న, కరాటే సత్యం, జహంగీర్, అశోక్, శివ తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలను అరికట్టాలి : కలెక్టర్



నవ తెలంగాణ - నారాయణపేట

చిన్న వయసులోనే పెళ్లి చేయడం వల్ల కలిగే అనర్థాలు, అనారోగ్య సమస్యలపై అవగాహన కల్పించి, బాల్య వివాహాలను అరికట్టేందుకు కృషి చేయాలని నారాయణపేట జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో బేటి పడావో - బేటీ బచావో, బచ్ పన్ బచావో ఆందోళన్, బాల్య వివాహాల నిర్మూలనపై ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. జిల్లాలో బాల్య వివాహాలు ఎక్కువగా జరిగే మండలాలను గుర్తించి ఆయా ప్రాంతాలలో బాల్యవివాహాల నిర్మూలన కోసం ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. జిల్లాలో ప్రస్తుతానికి బాల్య వివాహాలు తగ్గిన, ఇంకా కొన్ని మారుమూల ప్రాంతాలలో ఆడపిల్లల తల్లిదండ్రులు అవగాహన రాహిత్యంతో తమ పిల్లలకు చిన్న వయసులోనే పెళ్లిళు జరిపించేందుకు ప్రయత్నిస్తున్నారని అన్నారు. ఇకపై అలాంటి ప్రయత్నాలు కుడా జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, జిల్లాలో 12 నుంచి 18 సంవత్సరాల వయసు కలిగిన పిల్లల వివరాలను సేకరించి శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. శిక్షణా కార్యక్రమాలలో అవగాహన కల్పించే అంశాలను తనకు తెలియజేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ బచ్ పన్ బచావో ఆందోళన్ ఏజెన్సీ నిర్వాహకులను కోరారు. ఈ సమావేశంలో డీ డబ్ల్యూఓ నరసింహారావు, డీఈవో అబ్దుల్ ఘనీ, జీసీడీ ఓ పద్మ ,నలిని, సీడీపీఓలు, చైల్డ్ వెల్ఫేర్ లైన్ అధికారి తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

స్కూల్ యూనిఫామ్.. స్టిచింగ్ సెంటర్‌ను పరిశీలించిన కలెక్టర్



నవ తెలంగాణ - ఊట్కూర్

మండల కేంద్రమైన ఉట్కూర్ లోని మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో కొనసాగుతున్న మహిళ స్వశక్తి స్కూల్ యూనిఫామ్ కుట్టు కేంద్రాన్ని కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన స్కూల్ యూనిఫామ్ క్లాత్ కటింగ్, యూనిఫాం తయారీని పరిశీలించారు. రోజుకు ఒక మహిళా టైలర్ ఎన్ని జతల స్కూల్ యూనిఫామ్‌లను కుట్ట గలుగుతుందని తదితర విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఒక జత యూనిఫామ్ కుట్టడానికి ఎంత సమయం పడుతుందని స్వయంగా టైలర్లతోనే కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. కేంద్రంలో మొత్తం 20 మంది మహిళా టైలర్లు రోజుకు కుడుతున్న యూనిఫాంలను ఎక్కడ నిల్వ చేస్తున్నారని, కేంద్రంలో కొనసాగుతున్న యూనిఫాంల స్టిచ్చింగ్ పై కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. యూనిఫాంలను తొందరగా కుట్టేందుకు కృషి చేయాలని టైలర్లకు సూచించారు. కేంద్రంలో టైలర్లకు అవసరమైన తాగునీటి వసతి కల్పించాలని అక్కడి నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డీఆర్ డీ ఓ రాజేశ్వరి, అడిషనల్ డీఆర్డీఓ అంజయ్య, ఏపీఎం ఇందిరా, మండల మహిళా సమాఖ్య సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి పనులపై ఆడిట్

నవ తెలంగాణ - ఊట్కూర్



ఉట్కూర్ మండలంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన పనులకు మంగళవారం సామాజిక తనిఖీ బృందం తనిఖీ చేపట్టింది.ఈ సందర్భంగా ఎంపీడీవో కార్యాలయంలో సాంకేతిక సహాయకులు, పంచాయతీ కార్యదర్శులు, క్షేత్రస్థాయి సహాయకులు, సీనియర్ మెట్లు తదితరులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా 13వ సామాజిక తనిఖీకి సంబంధించి మొత్తం రూ.5 కోట్ల 49 లక్షల కు సంబంధించిన పనులకు ఆడిట్ జరగనుంది. ఇందులో కూలీలకు సంబంధించి రూ.4 కోట్ల 83 లక్షలు, మెటీరియల్ సంబంధించి రూ. 66 లక్షలకు ఆడిట్ నిర్వహించనున్నారు. ఏప్రిల్ 2023 నుంచి మార్చి 2024 వరకు జరిగిన పనులకు సామాజిక తనిఖీ జరగనుంది. అన్ని రికార్డులు ఈ బృందం పరిశీలించనుంది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ధనుంజయగౌడ్ అంబుడ్స్ పర్సన్ నాగిరెడ్డి , ఎస్ఆర్పీ నర్సయ్య , ఏపీవో సత్య ప్రకాష్ , ఈసీ మహిపాల్ రెడ్డి , ఏపీవో శ్రీనివాస్ ,టీఏ లు లక్ష్మారెడ్డి , మాణిక్ రావు , లక్ష్మీనారాయణ , పంచాయతీ కార్యదర్శులు, క్షేత్ర సహాయకులు, సీనియర్ మేట్లు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు సన్మానం



మక్తల్ : ఊషు ఛాంపియన్‌షిప్ పోటీల్లో మక్తల్ విద్యార్థుల ప్రతిభ 2 వ జూనియర్ ఇంటర్ డిస్టిక్ ఊషు ఛాంపియన్‌షిప్ ఈ నెల 18 న నిజాంబాద్ టీటీడీ కళ్యాణ మండపంలో జరిగిన ఇంటర్ డిస్టిక్ ఊషు పోటీలలో డ్రాగన్ షోటోకన్ కరాటే విద్యార్థులు వెండి, కాంస్య పతకాలు సాధించినట్టు కరాటే వ్యవస్థాపకులు సలాంబిన్ ఉమర్ తెలిపారు. ఇండియా చీఫ్ అండర్ -14 - 48కేజీ విభాగంలో బట్టి మాయ వెండి పతకం, అండర్ -14 బాలుర విభాగంలో యు శ్రీనివాస్ కాంస్య పథకం సాధించినట్లు తెలిపారు. గెలుపొందిన విద్యార్థులను మంగళవారం మక్తల్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి సన్మానించారు. చదువుతోపాటు క్రీడల్లో రాణిస్తే విద్యార్థులకు మంచి భవిష్యత్ ఉంటుందని పేర్కొన్నారు. డ్రాగన్ షోటోకన్ కరాటే డు స్పోర్ట్స్ చీఫ్ ఎగ్జామినర్ సి అంబ్రెష్, వైస్ ప్రెసిడెంట్ కే అంజన్ ప్రసాద్, ఊషు నారాయణపేట డిస్టిక్ సెక్రెటరీ మొహమ్మద్ సలీం, ట్రెజరర్ అశోక్, వంశీ తదితరులు పాల్గొన్నారు

విద్యార్థులకు ప్రశంసా పత్రాల అందజేత

మక్తల్ : మక్తల్ పట్టణంలో వెలిసిన వాసవీ కన్యకా పరమేశ్వరి దేవాల యంలో ఆర్యవైశ్య మహిళా సంఘం ఆధ్వర్యంలో పదవ తరగతి 2024 సంవత్సరంలో 9 జీపీఏ సాధించిన విద్యార్థినీ, విద్యార్థులు సీ. సాన్విక, కే.సాత్విక, బీ. నిషిత, జే.రోజా, బీ. రూపిక, బీ. ప్రణవ్, జీ.హన్సిక, ఎస్. మైత్రి, వీ. శ్రీవత్సల్, పీ. రాజ్ కుమార్, ఎం. అఖిల్, ఎం. సంజన, ఎం. సాధన, వీ. రవితేజ. ఇంటర్ 2024 సంవత్సరంలో 90శాతం ప్రతిభ కనబ రచిన విద్యార్థులు సిద్దార్థ, కె నేత్ర, బీ. భరత్ కుమార్, కే ఆశ్రిత్ కుమార్, బీ . ప్రవళిక, కే. యశ్వంత్, ఓ. కార్తీక్, జీ.సిద్ధార్థ, ఎన్.వర్ష , ఓ. సృజనలతో పాటు 20 మంది విద్యార్థినీ, విద్యార్థులకు మెమెంటో, ప్రశంసా పత్రాలను అందించి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి వచ్చిన తల్లి తండ్రు లు ప్రోత్సహించడంతో పిల్లలు చదువులో బాగా రాణించి, ఉన్నత చదువు లతో పాటు మక్తల్ పేరును నిలబెట్టాలని, నేటి బాలలే.. రేపటి పౌరులని పెద్దలు అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు కొత్త శ్రీనివాస్ గుప్త, బోరిశెట్టి భాస్కర్, మనసాని వెంకటేష్, నారాయణపేట జిల్లా ఆర్యవైశ్య మహిళా విభాగం అధ్యక్షురాలు కొత్త మీరా బాయి, మహిళా సంఘం అధ్యక్షురాలు మనసాని సరళ, కొత్త విజయలక్ష్మి, బోరిశెట్టి పద్మ, పద్మావతి, విద్యార్థినీ, విద్యార్థుల తల్లితండ్రులు పాల్గొన్నారు.



కొనుగోలు చేసిన ధాన్యాన్ని మిల్లులకు తరలించాలి

- నారాయణపేట జిల్లా ప్రత్యేక అధికారి శ్రుతి ఓజా



నవ తెలంగాణ - నారాయణపేట/ధన్వాడ

రైతుల నుంచి కొనుగోలు చేసిన వరి ధాన్యాన్ని మిల్లులకు తరలించాలని నారాయణపేట జిల్లా ప్రత్యేక అధికారి శ్రుతి ఓజా(ఐ ఏ ఎస్) ఆదేశించారు. మంగళవారం నారాయణపేట జిల్లా కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షతో కలిసి జిల్లా వ్యవసాయ శాఖ, సివిల్ సప్లై, పీ ఎస్ ఈ ఎస్, జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారులతో వరి కొనుగోళ్లపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ధాన్యం కొనుగోళ్లు ఇంకా ఎన్ని రోజులు జరుగుతాయని, ఇంకా ఎంత వరి ధాన్యం రైతుల వద్ద ఉండ వచ్చని అధికారులను పశ్నించారు. జిల్లా లో ఏర్పాటు చేసిన 107 కొనుగోలు కేంద్రా లకు ఇచ్చిన ధాన్యం సేకరణ లక్ష్యం పూర్తి చేశారా ?అని అడిగి తెలుసుకున్నారు. కొనుగోలు కేంద్రాలలో ఏమైనా సమస్యలు ఉంటే క్షేత్రస్థాయిలోనే పరిష్కరించుకోవాలని సూచించారు. ఈ నెలాఖరు వరకు కేంద్రాలను కొనసాగించాలని, ధాన్యం సేకరణ ను వేగవంతం చేయాలని తెలిపారు. అయితే ఇప్పటి వరకు జిల్లాలోని కొనుగోలు కేంద్రాల ద్వారా రైతుల నుంచి 32 వేల మెట్రిక్ టన్నుల పైచిలుకు ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరిగిందని, ఇంకా వెయ్యి మెట్రిక్ టన్నుల ధాన్యం విక్రయానికి వచ్చే అవకాశం ఉందని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జాన్ సుధాకర్ సమీక్షలో తెలుపగా, కేంద్రాలలో అవసరమైనన్ని గన్నీ బ్యాగులు, టార్పాలిన్లు అందుబాటులో ఉంచుకోవాలని ప్రత్యేక అధికారి శ్రుతి ఓజా అధికారులకు సూచించారు. తేమ శాతం ఎక్కువ ఉన్న ధాన్యం వస్తే ఎండ బెట్టిన తర్వాత కొనుగోలు చేయాలన్నారు. ధాన్యం బస్తాలను మిల్లులకు తరలించే క్రమంలో ఏమైనా ఇబ్బందులు వస్తున్నాయా అనిఅడిగి తెలుసుకున్నారు. ధ్యానం సేకరణను వేగంగా చేసి ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాన్ని పూర్తి చేయాలని సూచించారు. అంతకు ముందు జిల్లా ప్రత్యేక అధికారి శ్రుతి ఓజా నారాయణపేట జిల్లా పరిధిలోని మరికల్, ధన్వాడ మండల కేంద్రాల్లోని పీ ఎస్ ఈ ఎస్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న వరి కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, సివిల్ సప్లై డీఎం దేవదాస్, డీఎస్ఓ సుదర్శన్, డీఆర్డీఓ రాజేశ్వరి, స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డ్ కార్యదర్శి భారతి తదితరులు పాల్గొన్నారు.

జూన్ 8న లోక్ అదాలత్ : డీఎస్పీ



నవతెలంగాణ - నారాయణపేట

వివాదాలు అనేవి పెంచుకోవాలనుకుంటే జీవితకాలం కొనసాగుతాయని.. అవి ఇంతటితో సమాప్తం కావాలనుకుంటే ఒక నిర్ణయానికి వస్తే ఇప్పుడే అవి సమసిపోతాయని డీఎస్పీ ఎన్. లింగయ్య అన్నారు. జూన్ 8న జాతీయ లోక్ అదాలత్ సందర్భంగా జిల్లాలో వివిధ రకాల రాజీ పడదగు కేసులలో కక్షిదారులకు విజ్ఞప్తి చేస్తూ ఒక ప్రకటనను విడుదల చేశారు. జూన్ 8 న నారాయణపేట, కోస్గి కోర్టులలో నిర్వహించనున్న నేషనల్ లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మీకు తెలిసిన వాళ్లపై ఏమైనా కేసులు ఉంటే వాటిని రాజీ చేసుకొని కోర్టుకు హాజరైనట్లయితే ఆ కేసులను పూర్తిగా సమాప్తం చేయడం జరుగుతుందని అన్నారు. యాక్సిడెంట్ కేసులు, కొట్టుకున్న కేసులు, చీటింగ్ కేసులు, వివాహ బంధానికి సంబంధించిన కేసులు, చిన్న చిన్న దొంగతనం కేసులు, కరోనా సమయంలోని కేసులు, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు, తదితర రాజీ పడే కేసులలో ఈ నేషనల్ లోక్ అదాలత్లో రాజీ చేసుకో వచ్చని అన్నారు. ఈ అవకాశాన్ని కేసులలో ఉన్న ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇందుకు ఫిర్యాదు దారుడు, నేరస్తులు అందరూ తమ ఆధార్ కార్డు తీసుకుని సంబంధిత కోర్ట్/ప్రదేశంలో హాజరుకావాలని కోరారు. జాతీయ లోక్ అదాలత్‌లలో జిల్లా వ్యాప్తంగా బాధితులకు మంచి అవకాశం అని , ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

డ్రైవింగ్ సమయంలో అప్రమత్తంగా ఉండాలి

- ఎంటీఓ ఆర్ఎస్ఐ శివశంకర్



నవతెలంగాణ - నారాయణపేట

నారాయణపేట జిల్లా ఎస్పీ కార్యాలయంలోని ట్రైనింగ్ సెంటర్ ఎంటీఓ ఆర్ఎస్ఐ శివ శంకర్ ఆధ్వర్యంలో మంగళవారం జిల్లాలోని పోలీస్ మోటార్ వాహన డ్రైవర్లకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంటీఓ శివ శంకర్ మాట్లాడుతూ జిల్లా పోలీస్ స్టేషన్లలో పెట్రోల్ కార్ విధులు నిర్వర్తించే వాహన డ్రైవర్లు పెట్రోలింగ్ వాహనాన్ని నిరంతరం పెట్రోలింగ్ నిర్వహిస్తూ ఉండాలని, వాహనానికి జీపీఎస్ కనెక్ట్ చేయడం జరిగిందని వాహనాన్ని రాత్రి పెట్రోలింగ్ చేసే సమయంలో తమకు కేటాయించిన పోలీస్ స్టేషన్ పరిధిలో నిర్విరామంగా పెట్రోలింగ్ నిర్వహిస్తూ నేరస్తులపై నిఘా పెట్టాలని అన్నారు. ముందస్తు నేరాలు జరగకుండా చూడాలని, సైరన్ వేసుకుంటూ పెట్రోలింగ్ నిర్వహించాలని సూచించారు. వాహనాన్ని నిర్మానుష ప్రాంతాలలో, జనసామర్థ్యం గల ప్రదేశాలలో విజిబుల్ పోలీసింగ్ విధులు నిర్వర్తించాలన్నారు. ప్రతిరోజు ఉదయం కంప్యూటర్ ఆధారంగా వాహనాల పెట్రోలింగ్ రూట్ మ్యాప్ ను తనిఖీ చేయడం జరుగుతుందని, లేని పక్షంలో వారిపై శాఖ పరమైన చర్యలు తీసుకోనున్నట్లు హెచ్చ రించారు. వాహనానికి ఏదైనా సమస్య వస్తే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ చేసే సమయంలో అప్రమత్తంగా ఉండాలని అన్నారు. వాహనాల మెకానిజం పై పూర్తి అవగా హన కలిగి ఉండాలన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో విధులు నిర్వర్తించే సమయంలో అప్రమత్తంగా ఉండి తమకు కేటాయించిన వాహనాన్ని ప్రతిరోజు శుభ్రపరుస్తూ కండిషన్‌లో ఉంచుకోవాలని, సమ యానికి ఆయిల్ సర్వీసింగ్ చేయించుకోవాలని సూచించారు. ఎమర్జెన్సీ సమయంలో పై అధికారులకు వాహనాన్ని అందుబాటులో ఉండే విధంగా చూసుకోవాలని పేర్కొన్నారు. వాహనాన్ని నడిపించే సమయంలో ప్రతి ఒక్కరూ నీట్ టర్నవుట్ యూని ఫామ్ కలిగి ఉండాలని, సైన్ బోర్డ్స్ పై పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. మత్తు పదార్థాలు సేవించి వాహనాన్ని నడపరాదని హెచ్చ రించారు. పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో ఉన్న మోటార్ వాహనాల మెకానిజంపై డ్రైవర్లకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని పోలీసు మోటార్ వాహన డ్రైవర్లు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రాజీవ్‌గాంధీకి ఘన నివాళి

మక్తల్ :దివంగత మాజీ ప్రధానమంత్రి రాజీవ గాంధీ వర్ధంతి సందర్భంగా స్థానిక శాసన సభ్యులు వాకిటి శ్రీహరి మక్తల్ నియోజకవర్గ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పిం చారు. అనం తరం రాజీవ్‌గాంధీ దేశానికి అందించిన సేవలను ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుర్తు చేశారు. ఈ కార్య క్రమంలో మక్తల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.



మిషన్‌భగీరథ గేట్‌వాల్వ్‌పై.. పైకప్పు ఏర్పాటు





నవ తెలంగాణ - మరికల్

మిషన్‌భగీరథ నీటిని తొలగించి గేట్‌వాల్వ్‌పై పైకప్పును సంబంధిత అధికారులు ఏర్పాటు చేశారు. సోమవారం నవతెలంగాణ దినపత్రికలో మిషన్ భగీరథ నీరు కలుషితం అనే శీర్షికతో ప్రచురితమైన వార్తకు అధికారులు స్పందించారు. పనులు ప్రారంభించి, కలుషిత నీటిని తొలగించి, గేట్‌వాల్వ్‌పై పైకప్పు ఏర్పాటు చేశారు. దీంతో కాలనీవాసులు, చుట్టుపక్కల కుటుంబ సభ్యులు నవ తెలంగాణ పత్రికకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సమస్యలను వెలికి తీసి పరిష్కరించేందుకు నవతెలంగాణ పత్రిక ఎంతో కృషి చేస్తుందని పేర్కొన్నారు.

నర్సరీలపై దృష్టి సారించాలి


- మండల అభివృద్ధి అధికారి అంజిరెడ్డి



నవతెలంగాణ - ఉండవల్లి

గ్రామాల్లోని కొనసాగుతున్న నర్సరీలపై పంచాయతీ కార్యదర్శులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని మొక్కలు పెంచే విధంగా హరితహారం కింద మొక్కలు నాటడానికి సిద్ధంగా ఉండాలని మానవపాడు మండల అభివృద్ధి అధికారి అంజిరెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని అమరవాయి , కలుకుంట్ల , మద్దూరు, చిన్న పోతులపాడు, పెద్ద పోతలపాడు గ్రామాలను సందర్శించి అక్కడ నర్సరీ లను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. గ్రామాల్లో ఉన్న డంపింగ్ యార్డ్ ను వర్మీ కంపోస్టు ఎరువును షెడ్యూల్ పరిశీలించారు. నర్సరీలపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని పంచాయతీ కార్యదర్శులను ఆదే శించారు. వర్షాకాలం సమీపిస్తుండటంతో మొక్కలు నాటేందుకు సిద్ధంగా ఉండాలని , నర్సరీలోని మొక్కలు నాటేందుకు సిద్ధం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు , సేవకులు తదితరులు పాల్గొన్నారు.

భౌతిక కాయానికి నివాళి



మక్తల్ : మక్తల్ పట్టణంలోని షరీఫా మసీదు సదర్ , ఎస్ ఆర్ ట్రాన్స్పోర్ట్ నజీర్ అహ్మద్ మృతి చెందాడు. ఆయన భౌతిక కాయానికి ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జోగులాంబ గద్వాల
బుధవారం మే22 2024 www.navatelangana.com

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం



నవతెలంగాణ-ఆమనగల్

ఆకుతోటపల్లిలో బుధవారం ఉదయం నాలుగు గంటల పాటు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్ ఏఈ సీతారామ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆకుతోటపల్లి విద్యుత్ సబ్ డివిజన్ పరిధిలోని 33 కేవీ, 11 కేవీ, కాటన్ మిల్ 11 కేవీ లైన్‌లో (విఠాయిపల్లి) ఉన్న చెట్లను తొలగిస్తున్నందున ఆకుతోటపల్లితో పాటు పై ఫీడర్ పరిధిలోని ఇండస్ట్రీస్‌లకు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఆయన తెలిపారు. అదేవిధంగా 11 కేవీ ముర్తుజపల్లి లైన్‌లో మధ్యాహ్నం 2.30 నుంచి 5.30 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఆయన పేర్కొన్నారు.

అనారోగ్య బాధితుడిని పరామర్శించిన జీఎల్ఎన్ రెడ్డి



నవతెలంగాణ-ఆమనగల్

కడ్తాల్ మండల కేంద్రానికి చెందిన కేశని జంగయ్య అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్‌లోని నీమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న కడ్తాల్ మాజీ సర్పంచ్ గూడూరు లక్ష్మీ నరసింహరెడ్డి మంగళవారం ఆస్పత్రికి వెళ్లి జంగయ్యను పరామర్శించి, అతని ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. తన వంతు సహాయంగా వైద్య ఖర్చుల నిమిత్తం జంగయ్య కుటుంబ సభ్యులకు రూ.5 వేలు ఆర్థికసాయం అందజేశారు. ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ఆర్థిక సహాయం అందేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఆయన వెంట నాగరాజు తదితరులు ఉన్నారు.

ఆధునిక భారత సాంకేతిక నిర్మాత రాజీవ్ గాంధీ



- కాంగ్రెస్ శేరిలింగంపల్లి ఇన్‌చార్జి జగదీశ్వర్ గౌడ్

నవతెలంగాణ-రంగారెడ్డి డెస్క్

ఆధునిక సాంకేతిక నిర్మాత రాజీవ్ గాంధీ అని కాంగ్రెస్ శేరిలింగంపల్లి ఇన్‌చార్జి జగదీశ్వర్‌గౌడ్ అన్నారు. పార్టీ నాయకులు మన్నెపల్లి సాంబశివరావు ఆధ్వర్యంలో మంగళవారం రాజీవ్ గాంధీ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా మియాపూర్ డివిజన్ హుడ మయూరి నగర్ వృద్ధాశ్రమంలో పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశానికి 1992లో సాంకేతిక విప్లవాన్ని తీసుకొచ్చిన వ్యక్తి రాజీవ్ గాంధీ అని గుర్తు చేశారు. కంప్యూటర్ విదేశీ పెట్టుబడును తదితర అంశాలపై భారతదేశాన్ని ప్రపంచ దేశాల ముందు ఒక బలమైన శక్తిగా నిలపడం కోసం రాజీవ్ గాంధీ చేసిన కృషి భారతదేశం మరువలేనిదని ఆయన తెలిపారు. రాజీవ్ గాంధీ ఆశయ సాధనకు ప్రతీ కాంగ్రెస్ కార్యకర్త కృషి చేయాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తాండ్రరామచంద్రగౌడ్, రవి, వినోద్, శ్రీకాంత్, ఉదయ్ కిరణ్, యలమంచిలి, లింగమనేని సాంబశివ రావు, పూజ బిల్డర్ కృష్ణారావు, నారాయణరావు, వెంకటరెడ్డి, వెంకట రామిరెడ్డి, విష్ణువర్ధన్, మన్నే విజయ్, రామరాజు, సుబ్బరాజు, సరస్వతి, పద్మిని ప్రియదర్శిని, మాధవిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్‌కు అంతరాయం

నవతెలంగాణ-రంగారెడ్డి డెస్క్

11కెవి లైన్ నిర్వహణ పనుల కోసం 11కెవి ఫీడర్లను అనుసరించి విద్యుత్ సరఫరా బుధవారం నిలిపివేస్తున్నట్టు విద్యుత్ శాఖ అధికారులు మంగళవారం ఒక ప్రకనటలో తెలిపారు. 11కేవీ శాంతి నగర్ (మదీన గూడ) ఫీడర్ 33/11 కేవీ మదీనగూడ సబ్ స్టేషన్ నుండి ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 12.30 వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్టు పేర్కొన్నారు. శాంతి నగర్, దీప్తి శ్రీ నగర్ రోడ్ నెం: 14,26, శుభోదయ అపార్ట్‌మెంట్స్, ధర్మ పురి టెంపుల్ రోడ్, దీప్తి శ్రీ నగర్, జీహెచ్ఎంసీ పార్క్ ప్రాంతం, సువేలా ప్రాజెక్ట్, ఆదర్శ్ నగర్, 11కేవీ సీబీఆర్ ఎస్టేట్ ఫీడర్ 33/11 కేవీ మదీనాగూడ సబ్ స్టేషన్ నుంచి మధ్యాహ్నం 1.30 నుండి 3 గంటల వరకు నిలిపివేస్తున్నట్టు తెలిపారు. సీబీఆర్ ఎస్టేట్స్ దగ్గర, దీప్తి శ్రీ నగర్, దుర్గా ఎస్టేట్స్, అట్లాంటిక్ సిటీ 33/11కేవీ వేమన కాలనీ సబ్ స్టేషన్ నుండి మధ్యాహ్నం 3.3 నుండి సాయంత్రం 5 వరకు విద్యుత్ నిలిపివేస్తున్నట్టు పేర్కొన్నారు. విద్యానగర్, సురక్ష హిల్స్ అర్జున్ రెడ్డి కాలనీ, పద్మజ కాలనీ, శుభోదయ కాలనీ, అపర్ణ హిల్స్, అపర్ణ హిల్ వ్యూ పార్క్ అపార్ట్‌మెంట్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్టు అధికారులు పేర్కొన్నారు.

మియాపూర్ ప్రాంతంలో...

చెట్ల నరికివేత కోసం మదీనగూడ, ఎంఏ నగర్, స్టాలిన్ నగర్, ప్రశాంత్ నగర్, ఏలియన్స్ రోడ్డులో ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 12.30 వరకు, ప్రగతి నగర్ ఎన్‌క్లేవ్ ఫీడర్ (మదీనగూడ), న్యూ ప్రశాంత్ నగర్, మిత్రా హాస్పిటల్ ప్రాంతం, అల్లూరిసీతారాం రాజు నగర్, సాయి రామ్ నగర్.లలో మధ్యాహ్నం 1.30 నుంచి 3.00 గంటల వరకు, ఆర్టీసీ కాలనీ ఫీడర్ ఆర్టీసీ కాలనీ, శిల్పా లేఅవుట్, బాలాజీ లేఅవుట్ ప్రాంతంలో సాయంత్రం 03.30 నుంచి 5 గంటల వరకు విద్యుత్ నిలిపి వేస్తున్నట్టు అధికారులు తెలిపారు.

మావూరి బాయంటే..

తరాల చరిత రాసుకునే పెద్ద ఓయ్యి..
ఎన్నటి దినములో కట్టిన అ బాయి
నాటి నుండి నేటివరకు
చిన్న పిల్లల నుండి
పండు ముసలోల్ల దాక
మా ఊరు మొత్తం
ఈ బాయి లోనే ఈత నేర్చారు..
ఎండకాలం వచ్చిందంటే చాలు
బడిపిల్ల లంత హన్మాండ్ల గుడికాడ
రచ్చ బండ కాడ కలిసి
ముచ్చట్లు పెట్టేరు.
గుడి ముందు గల మర్రిచెట్టుకింద
గోటీల ఆట,బంతి ఆట
ఇలా తీరొక్కఆటలాడి అలసిపోయేరు...
సేనికాడ పొలంపనులుచేసినోళ్ల
సెర్ల ఒండుపనులు చేసినోల్లు
ఎండ తాపం చేత అలసిపోయినోళ్లు
భుజాన పంజ గుడ్డ ఏసుకొని బాయికాడికి ఒస్తారు
చిన్నపిల్లలు తరిమినట్లు బాయికి ఊరుకుతు వస్తారు...
సోర పిల్గాడు కేక పెట్టి
ఎగిరి గంతేసి దుంకితే
వుబికి వచ్చిన నీటిబుడగా
నురుగు బాయికి ఎంతో అందం
కప్పగంతులాట దొరకబట్టే ఆట
ఆడుతుంటే పోరగాండ్లను
మందలియ్య ఒశము గాదు...



తానముసాలని బాయి గడ్డ కెక్కితే
బోయ పిల్లడొకడు బురద జల్లేడు
ఈత బాగా ఈది దమ్ము వచ్చినోడు
మోటపూరి బండ మీద బోర్లపడుతాడు
మునుఖంబెండ్లు గట్టి కొత్తగా ఈతకొచ్చినా
పిల్లాలమీద గుదుమకొడుమా
పిల్లడు గురువు అవుతాడు...
చిన్న పెద్దలు కలిసి బాయిలో గేంతులేస్తుంటే
గర్భగుడిలో ఉన్నట్టుగా నిండుగుంటది
పిల్లల కేకలతో బాయంత కిక్కిరిస్తది
గలగల నవ్వుతుంటది తోవెంటపొయ్యేటోళ్లు
బాయిలో దుల్లా పిల్లల దుంకులాట
చూసి ఆదామరిసేరు...
సుట్టు పక్కల మూడు ఊర్ల పిల్లలకు
మా ఊరి బాయిలో నీళ్ల సంగతి ఎరుకైయితే
చెరువులో వలస కొంగలోలినట్లు అంబటి
యాళ్ల నుండి మిట్ట మధ్యాహ్నం దాక ఇతలాడి
తమ స్నేహితులను పలకరించి పోయేరు...



రచన : డాక్టర్ సున్నపు అశోక్
(చిత్రకారుడు, కవి, రచయిత)
గ్రామం : యాంకి.
మండలం : దౌల్తాబాద్.
కొడంగల్ నియోజకవర్గం.
జిల్లా :వికారాబాద్.
9912876811

రిజర్వేషన్లపై బీజేపీది కపట ప్రేమ

- సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకులు ఎంవీ రమణ

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

రిజర్వేషన్ల పై బీజేపీది కపట ప్రేమ అని , అధికారం కోసం అడ్డగోలుగా అవాస్తవాలను ప్రచారం చేస్తున్నదని సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకులు ఎంవీ రమణ విమర్శించారు. మంగళవారం స్థానిక సీపీఐ(ఎం) జిల్లా కార్యాలయంలో ఏ.పరంజ్యోతి అధ్యక్షతన ఏర్పాటు చేసిన జిల్లా కమిటీ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ లోక్ సభ ఎన్నికలలో 5దశలు ముగిసే నాటికి బీజేపీకి ఓటమి భయం పట్టుకున్నదని, అందుకే ప్రజల దృష్టి మరల్చేందుకు తద్వార ఎన్నికలో లబ్ధి పొందేందుకు రిజర్వేషన్ల పేరుతో ప్రజలను మభ్యపెడుతున్నారని అన్నారు. రాజ్యాంగాన్ని మారుస్తామని, రిజర్వేషన్లు రద్దు చేస్తామని బీజేపీ అగ్ర నాయకులే బహిరంగంగా ప్రకటించారని అన్నారు. మండల్ కమిషన్ నివేదికను వ్యతిరేకించిన మొదటి పార్టీ బీజేపీయేనని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలో ఇచ్చిన హామీ మేరకు.. కుల గణన వెంటనే ప్రారంభించాలని , కుల గణన పూర్తి చేసిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించాలని డిమాండ్ చేశారు. సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ వెంకటస్వామి మాట్లాడుతూ జిల్లాలో కొనుగోలు కేంద్రాలలో వర్షానికి తడిచిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలనీ, కోనుగోలు చేసిన ధాన్యానికి సంబంధించిన డబ్బులను రైతుల ఖాతాలలో జమ చేయాలనీ డిమాండ్ చేశారు. జిల్లాలో గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలు సక్రమంగా జరగడం లేదని, కూలీలకు మస్టర్లు పే స్లిప్ లు ఇవ్వకుండా పని ప్రదేశాల్లో కనీస సౌర్యాలు కల్పించకుండా, కనీస కూలి చెల్లించకుండా ఇబ్బంది పెట్టడం వంటి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అయిజ మున్సి పాలిటీలోని పెద్దవాగు బ్రిడ్జీ నిర్మాణం పూర్తి కాక ప్రయాణికులు, పట్టణ వాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొం టున్నారని, వెంటనే బ్రిడ్జీ నిర్మాణాన్ని పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో సిబ్బంది నియామకంలో వారి పని విధానంలో అనేక అవి నీతి అక్రమాలు చోటు చేసుకున్నాయని అన్నారు. ఇప్పటి వరకు జరిగిన సిబ్బంది రిక్రూట్మెంట్ పై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు. అదే సందర్భంగా విధుల పట్ల



బాధ్యతారాహిత్యంగా వ్యవహ రిస్తున్న వైద్యులు సిబ్బందిపై శాఖపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభమవుతున్నందున రైతులకు నాణ్యమైన విత్తనాలు అందే విధంగా చర్యలు తీసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారులను కోరారు. ఆర్డీఎస్‌ను ఆధునికరించి చివరి ఆయకట్టుకు సాగునీరందేలా నీటిపారుదల శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి ఏ.వెంకటస్వామి, జిల్లా కమిటీ సభ్యులు రేపల్లె దేవదాసు, వీవీ నరసింహా, నర్మద, ఉప్పేర్ నరసింహ, ఈదన్న తదితరులు పాల్గొన్నారు.

ప్రజల సంరక్షణకే తనిఖీలు



- సరైన పత్రాలు లేకుండా వాహనాలు నడపరాదు
- డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి
- 43 ద్విచక్ర వాహనాలు, 03 ఆటోలు, 4 నాలుగు చక్రాల వాహనాలు సీజ్

నవతెలంగాణ-వికారాబాద్ కలెక్టరేట్

ప్రజల సంరక్షణ కోసమే గ్రామాల్లో, పట్టణాల్లో తనిఖీలు చేపడుతున్నట్టు డీఎస్పీ శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు మంగళవారం వికారాబాద్ పట్టణంలోని రాజీవ్ గృహకల్పలో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా గృహకల్పలోని అనుమానస్పదమైన వ్యక్తులు, పరిసరాలు, సరైన పత్రాలు లేని వాహనాలను తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో 43 ద్విచక్ర వాహనాలు, 03 ఆటోలు, 4 నాలుగు చక్రాల వాహనాలను సీజ్ చేశారు.

ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడారు. ప్రజల సంరక్షణ కోసమే కాలనీలలో కమ్యూ నిటీ కాంటాక్ట్ కార్యక్రమం చేపడుతున్నట్టు తెలిపారు. ప్రజలు ఎవ్వరు కూడా ఎలాంటి భయబ్రాంతులకు గురి కావొద్దని సూచించారు. ప్రజలు నివసించే చుట్టూ పక్కల ఉన్న పరిసరాలను, నివసించే మనషుల గురించి ఎప్పటి కప్పుడు పరిశీలిస్తూండాలని తెలిపారు. ఎవరిపైన అయినా ఏదైనా అనుమానం కల్గితే వెంటనే పోలీస్ అధికారులకు తెలియజేయాలనీ, సిజ్ చేసిన వాహనాల యజమానులు వికారాబాద్ పోలీస్ స్టేషన్‌లో వాహనాలకు సంబంధించిన సరైన పత్రాలను చూపించి తీసుకొని వెళ్లొచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ ఎస్‌హెచ్‌ఓ ఎ.నాగరాజు, ధరూర్ సర్కిల్ ఇన్స్‌స్పెక్టర్ రామకృష్ణ, మోమిన్‌పేట్ సర్కిల్ ఇన్స్‌స్పెక్టర్ ఆంజనేయులు, వికారాబాద్ సబ్ డివిజన్ పరిధిలోని 5మంది ఎస్ఐ లు, వికారాబాద్ సబ్ డివిజన్ అధికారులు, క్యూఆర్టి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

భారతీయ విద్యార్థులకు యూనివర్శిటీ ఆఫ్ గ్వెల్ఫ్ స్కాలర్‌షిప్‌లు

- భారత్‌లో ఈనెల 17 నుంచి 26వ తేదీ వరకు స్పాట్ అడ్మిషన్లు

నవతెలంగాణ-రంగారెడ్డి డెస్క్

కెనడాలోని అత్యుత్తమ యూనివర్శిటీలలో ఒకటైన అంటారియోలోని గ్వెల్ఫ్ విశ్వవిద్యాలయం భారతీయ విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు అందజేస్తుంది. కెనడా బయట నుంచి ప్రవేశం పొందే అండర్ గ్రాడ్యుయేట్ విద్యార్థులకు 'కెనడా ప్రెసిడెంట్ స్కాలర్‌షిప్' కింద రెండు వేల డాలర్లు అందజేయనున్నారు. భారతదేశానికి చెందిన విద్యార్థులు ఐదు కీలక కోర్సులపై ఆసక్తి కనబరుస్తూ ఉంటారు. ఈ సందర్భంగా గ్వెల్ఫ్ విశ్వవిద్యాలయం అధ్యక్షురా లు, వైస్ ఛాన్సలర్ డాక్టర్ షార్లెట్ యేట్స్ మాట్లాడుతూ విశ్వవిద్యాలయం ప్రతినిధులు ఈనెల 17 నుంచి 26వ తేదీ వరకు భారతదేశంలో ఉంటారన్నారు. అర్హత కలిగిన అండర్ గ్రాడ్యుయేట్ విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. స్పాట్ అడ్మిషన్ అందించనున్నామని తెలిపారు. మరింత సమాచారం కోసం india@uogue lph.caలో సంప్రదించాలన్నారు. విశ్వవిద్యాలయంలో అంతర్జాతీయ విద్యార్థులకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. ఈ ఏడాది ఎక్కువ మంది విద్యార్థులు వస్తారని భావిస్తున్నామని తెలిపారు. ఈ స్కాలర్‌షిప్‌తో పాటు 5,500 నుంచి 9,500 డాలర్ల మధ్య విశ్వవిద్యాలయం ఇంటర్నేషనల్ ఎంట్రన్స్ స్కాలర్‌షిప్ అందించనున్నామని పేర్కొన్నారు. ఇది అత్యుత్తమ అకడమిక్ విజయానికి గు ర్తింపుగా మొదటిసారి పోస్ట్ సెకండరీ అధ్యయనాలలో ప్రవేశించే అంతర్జాతీయ విద్యార్థులకు ఇవ్వబడుతుందన్నారు.

కెనడా ప్రెసిడెంట్ స్కాలర్‌షిప్ అందించడంతో పాటు అంతర్జాతీయ అండర్ గ్రాడ్యుయేట్, అంతర్జాతీయ మాస్టర్స్ విద్యార్థులకు అన్ని రకాలుగా సపోర్ట్ ఉంటుందన్నారు. అంతర్జాతీయ పీహెచ్‌డీ విద్యార్థుల మొదటి సంవత్సరం అధ్యయనం కోసం రెసిడెన్సీ హామీ ఇస్తున్నామన్నారు. విశ్వవిద్యాలయంలో విద్యార్థులకు గ్రాడ్యుయేషన్‌కు మించి మారుతున్న ప్రపంచానికి అనుగుణంగా నైపుణ్యాలను అందిస్తున్నామని తెలిపారు. అంతర్జాతీయ విద్యార్థుల గ్రాడ్యుయేట్ అయ్యే వరకు సమర్థవంతమైన సపోర్ట్



ఇస్తున్నా మని పేర్కొన్నారు. విశ్వ విద్యాలయం గ్వెల్ఫ్ నగరంలో ఉంద న్నారు. ఇది కెనడాలోని మొదటి మూడు సురక్షితమైన నగరాలలో ఒకటన్నారు. టొరంటో నుంచి గంట దూరం మాత్రమే నమ్నారు. ఈ విశ్వవిద్యాలయం ప్రపంచంలో ఉన్న ఏడు ఖండాలలో ఆరింటిలోని 140 దేశాల నుంచి విద్యార్థులు వస్తున్నారని తెలిపారు.

గ్వెల్ఫ్ విశ్వవిద్యాలయం కెనడా - ఇండియా నెట్‌వర్క్‌ను ప్రోత్సహిస్తుందన్నారు. కెనడా ఇండియా ఫౌండేషన్ సహకారంతో నిర్వహిస్తున్న గ్లోబల్ థాట్ లీడర్ ఇన్ రెసిడెన్స్ ప్రోగ్రామ్, రచయిత, మాజీ దౌత్యవేత్త వికాస్ స్వరూప్‌ను గత సంవత్సరం క్యాంపస్‌కు తీసుకువచ్చిందని తెలిపారు. కెనడాలోని భారత హైకమీషనర్ హిస్ ఎక్సలెన్సీ సంజయ్ కుమార్, ప్రపంచ ఆరోగ్య సంస్థ మాజీ ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ సౌమ్య స్వామినాథన్‌తో సహా ఈ విశ్వవిద్యాల యం గత సంవత్సరం ఇతర భారతీయ ప్రముఖులకు కూడా ఆతిథ్యం ఇచ్చిందన్నారు. కెనడా ఇండియా రీసెర్చ్ సెంటర్ ఫర్ లెర్నింగ్ అండ్ ఎంగేజ్‌మెంట్ (సీఐఆర్సీఎల్ఈ)కి, భారతదేశం లో విద్యనభ్యసిస్తున్న భారతీయ సహచరులతో సహకరిస్తున్న అనేక మంది పరిశోధకులకు నిలయంగా భారతదేశంతో గ్వెల్ఫ్ విశ్వవిద్యాలయం పరిశోధన సంబంధాలను కలిగి ఉందన్నారు. యూనివర్శిటీ ఆఫ్ గ్వెల్ఫ్‌లో వెటర్నరీ మెడిసిన్‌లో ప్రొఫెసర్ అయిన డాక్టర్ పర్వీష్ మదన్ ప్రస్తుతం ద్వైపాక్షిక పరిశోధన సంబంధాలను ప్రోత్సహించడానికి శాస్త్రి ఇండో-కెనడియన్ ఇన్స్టిట్యూట్‌కు అధ్యక్షుడిగా ఉన్నారన్నారు. తదుపరి తరం ప్రపంచ ఆలోచనా నాయకులకు శిక్షణ ఇవ్వడానికి అవసరమైన ఆలోచనలు, జ్ఞానం మార్పిడికి భారతీయ సంస్థలతో భాగస్వామ్యం కలిగి ఉన్నామన్నారు.

గప్‌చుప్..

- సైలెంట్ అయిన ఎంపీ అభ్యర్థులు
- దగ్గర పడుతున్న ఫలితాల తేదీ
- ఫలితాలపై స్పష్టత లేకపోవడంతో మౌనం
- అంతుచిక్కని ఓటరు నాడీ
- ఏటు తేల్చని అంతర్గత సర్వేలు

గత కొద్ది రోజుల క్రితం దాకా రాష్ట్రంలో ఎన్నికల హడావీడి అంత ఇంతా కాదు. ఈ నెల 13న పార్లమెంట్ ఎన్నికలు ముగిసిన తరువాత ఒకటి, రెండు రోజులు ఎన్నికల కోలాహలం నడిచింది. ఆయా పార్టీల నాయకులు, పోటీ చేసిన అభ్యర్థులు తమ గెలుపుపై ప్రకటనలు చేశారు. రెండు, మూడు రోజులు ప్రజలతో మమేకం అయ్యే ప్రయత్నం చేశారు. ఆ తరువాత ఎంపీ అభ్యర్థులు సైలెంట్ అయ్యారు. ఎన్నికలకు, ఫలితాలకు మధ్య గ్యాప్ రావడంతో అందరూ మౌనంగా ఉండిపోయారు. దీనికి తోడు ఫలితాలపై స్పష్టత లేకపోవడం, గెలుపుపై పక్కాగా సమాచారం కూడా లేకపోవడం, ఓటరు నాడీ కూడా అంతుచిక్కకపోవడంతో అభ్యర్థులు సైలెంట్ అయ్యారు.

నవతెలంగాణ-రంగారెడ్డి డెస్క్

రంగారెడ్డి జిల్లా పరిధిలోని చేవెళ్ల పార్లమెంట్ సెగ్మెంట్‌కు ఈ నెల 13న ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో మూడు ప్రధాన పార్టీల అభ్యర్థులు పోటీ పడ్డారు. బీఆర్ఎస్ నుంచి కాసాని జ్ఞానేశ్వర్, కాంగ్రెస్ నుంచి గడ్డం రంజిత్‌రెడ్డి, బీజేపీ నుంచి కొండ విశ్వేశ్వర్‌రెడ్డి పోటీ పడ్డారు. ఇక్కడ ముందు త్రిముఖ పోటీ ఉంటుందని అందరూ భావించారు. కానీ ఎన్నికలు ముగిసిన తరువాత బీజేపీ, కాంగ్రెస్ మధ్యే పోటీగా మారింది. ఈ రెండు పార్టీల మధ్య పోటీ బలంగా ఉంటుందని ఎన్నికల ప్రక్రియను గమనిస్తే తెలుస్తోంది. ఈ రెండు పార్టీల్లో ఎవరూ గెలిచినా చాలా తక్కువ మెజార్టీతో గెలిచే అవకాశాలు ఉన్నాయని తెలుస్తోంది. క్రాస్ ఓటింగ్ కూడా బాగా జరిగినట్టు ప్రచారం జరుగుతోంది.



అదే జరిగితే క్రాస్ ఓటింగ్ ఎవరికి లాభం చేకూర్చుతుందోనన్న చర్చ కూడా నియోజకవర్గంలో జరుగుతోంది. ఈ పరిణామాల దృష్ట్యా ఏ అభ్యర్థికీ కూడా తన గెలుపుపై స్పష్టత రావడం లేదు.

గ్రామాల్లో కనిపించని హంగామా

ఎన్నికలు అంటే మనకు ఓ పెద్ద పండుగ. ప్రతీ పల్లెలో కొత్త వాతావరణం నెలకొంటుంది. ఎన్నికల నోటిఫికేషన్ నుంచి ఓటింగ్ రోజు వరకూ ఆ హంగామా అంత ఇంతా ఉండదు. గ్రామాల్లో ఆయా పార్టీల అభ్యర్థుల తరపున గ్రామ స్థాయి నాయకులు చేసే ప్రచారం మమూలుగా ఉండదు. తమ నాయకుడి గెలుపు కోసం ఇంటింటి ప్రచారం, పోస్టర్లు పంచడం, బ్యానర్లు కట్టడం, ప్రత్యేకంగా కమిటీలు వేసుకోని మరీ ప్రచారం చేయడం. ఇలా అనేక కార్యక్రమాల్లో ఎన్నికలు ముగిసే వరకు గ్రామంలో చాలా హడావీడిగా ఉంటుంది. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో సైతం ఈ హంగామా రెట్టింపు స్థాయిలో కనిపించింది. ఈ నెల 13న ఎన్నికలు ముగియడంతో గ్రామాల్లో అంతా సైలెంట్ అయిపోయింది. గ్రామ స్థాయి క్యాడర్ రాజకీయ కార్యక్రమాలు దూరంగా ఉంటున్నారు. ఎన్నికల్లో ప్రత్యర్థులుగా ఉన్న వారే.. ఇప్పుడు అందరూ కలిసి ఇతర పనుల్లో నిమగ్నమయ్యారు.

నాయకులు గప్‌చుప్..

పార్లమెంట్ ఎన్నికలు ముగిశాక ఆయా పార్టీల నుంచి పోటీ చేసిన అభ్యర్థులు మౌనంగా ఉన్నారు. గెలుపు కోసం ఎన్నికల్లో ఎంతో తీవ్రంగా శ్రమించిన అభ్యర్థులు ఫలితాలకు ఇంకా చాలా సమయం ఉండడంతో రాజకీయ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నారు. అయితే పోలింగ్ బూత్‌ల వారీగా ఎజెంట్ల నుంచి పోలింగ్ సరళీ, గెలుపుపోటములపై ప్రభావం, తదితర విషయాలపై ఆరా తీస్తున్నారు. తమకు అనుకూలమని భావించిన నియోజకవర్గాల్లో ఓటింగ్ బాగా జరిగిందా.. తాము అనుకున్న మెజార్టీ వస్తుందా.. అనే అంశాలపై అంతర్గతగా చర్చించుకుంటున్నట్టు సమాచారం. ఆయా పార్టీల బూత్, గ్రామ, మండల, నియోజకవర్గాల ఇన్‌చార్జిల నుంచి కూడా సమాచారం తెప్పించుకుంటున్నారు. అలాగే ఇతర కొన్ని ప్రయివేట్ సంస్థల ద్వారా కూడా సిక్రెట్ సర్వేలు చేయించుకుంటున్నట్టు తెలుస్తోంది. అయితే ఎన్ని విధాలుగా సమాచారం తెప్పించుకున్నా.. ఎన్ని సర్వేలూ చేయించినా గెలుపుపై మాత్రం ఎవరికీ స్పష్టత రావడం లేదు. ఓటరు నాడీ అంతుచిక్కడం లేదు. దాంతో అందరూ పైకి మేమే గెలుస్తామని చెబుతున్నప్పటికీ లోన మాత్రం ఆందోళనలోనే ఉన్నారు. అందుకే అభ్యర్థులందరూ సైలెంట్ అయ్యారని నియోజకవర్గ ప్రజలు చర్చించుకుంటున్నారు.



పెండింగ్ దరఖాస్తులను పరిశీలించాలి

- త్వరితగతిన పరిష్కరించాలి
- రెవెన్యూ అధికారులకు జిల్లా కలెక్టర్ శశాంక ఆదేశాలు

నవతెలంగాణ-రంగారెడ్డి ప్రాంతీయ ప్రతినిధి

పెండింగ్ ధరణి దరఖాస్తుల పరిశీలన వేగవంతం చేయడంలో ఎలాం టి పొరపాట్లు జరగకుండ బాధ్యతగా పని చేయాలని జిల్లా కలెక్టర్ శశాంక సంబంధిత రెవెన్యూ అధికారులకు సూచించారు. మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం సమావేశ మందిరంలో ధరణి దరఖాస్తుల పరిశీలన, ప్రభుత్వ భూములు రక్షణపై రెవెన్యూ అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ధరణి పోర్టల్ పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను ఏ విధంగా పరిష్కరించాలి అనే విషయం పై ఆర్డీఓలకు, తహసీల్దార్లకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గడువు లోపల పెండింగ్ ఉన్న సమస్యలను పరిష్కరించాలని అన్నారు. ప్రతి దరఖాస్తునూ క్షుణ్ణంగా పరిశీలించి అవసరమైతే ఫీల్డ్ ఇన్స్పె క్షన్ చేసి ఆన్‌లైన్‌లోనే కాకుండా ఫైల్స్ రూపంలో కూడా నిర్వహించాలని తహసీల్దార్లను ఆదేశించారు. రిపోర్టులను పరిశీలించి సంబంధిత నివేది కలతో పూర్తిస్థాయిలో కలెక్టరేట్‌కు సమర్పించాలని అన్నారు. ప్రభుత్వం పెండింగ్ దరఖాస్తుల పరిశీలనకు మే 31 తేదీ వరకు పెండింగ్ సమస్యలు పరిష్కరించేలా ప్రత్యేక చర్యలు చేపట్టాలని, చాలా బాధ్యతతోపాటు వేగవం తంగా పూర్తి చేయాలన్నారు. ప్రతి మండలంలోని గ్రామాల వారీగా ప్రభుత్వ భూముల వివరాలు ప్రతీ తహసీల్దార్ వద్ద ఉండాలని, ధరణి దరఖస్తులను అందుబాటులో ఉన్న రికార్డుల ద్వారా పరిశీలించి పూర్తి చేయాలన్నారు. మాడ్యూల వారీగా ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని, ప్రతి దరఖాస్తునూ పరిష్కరించేలా చర్యలు చేపట్టాల్సి ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ భూపాల్‌రెడ్డి, ఆర్డీఓలు, తహసీల్దార్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.